# విశాల భారతి

తెలుగు దినపత్రిక

17-04-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 106


## సెగలు పుట్టిస్తున్న ఎండలు

- తెలంగాణలో రానున్న ఐదు రోజులు ఎండలు తీవ్రం
- ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు
- ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశం ఉంది
- మధ్యాహ్నం పూట బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరిక
- ఉత్తర, పశ్చిమ తెలంగాణలో ఎండల ప్రభావం మరీ ఎక్కువ
- వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలి

02




# ఏడు కులాల చేతుల్లో భూమి

## 32శాతం జనాభా ఉన్న 7 కులాల వద్దే 51.4శాతం భూమి

- 4.8శాతం జనాభా ఉన్నా 11.5శాతం భూములతో రెడ్డి సామాజిక వర్గం
- 10.3శాతం ఉన్న మాదిగలు జనాభాలో పెద్ద వర్గమైనా భూమిలో వెనుక
- బీసీ వర్గాల్లో అత్యధికంగా 62శాతం మందికి సొంత భూమి ఉంది
- బ్రాహ్మణుల్లో 16.4శాతం మందికి కార్లు ఉంటే ఎస్టీల్లో 0.2శాతం మందికే
- కమ్మ, కోమటి ఇళ్లలో 42శాతం పైగా ఫ్రిడ్జ్‌లతో మెరుగైన స్థితిలో ఉన్నారు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ గడ్డపై సామాజిక ముఖచిత్రం ఇప్పుడు మునుపెన్నడూ లేని విధంగా ఒక స్పష్టమైన మలుపు తిరుగుతోంది. అంకెలు అబద్ధం చెప్పవని అంటారు కానీ, తాజాగా వెలుగులోకి వచ్చిన సామాజిక ఆర్థిక సర్వే వివరాలు చూస్తుంటే మన వ్యవస్థలో వేళ్లూనుకున్న అసమానతలు సామాన్యుడి గుండెల్ని పిండేస్తున్నాయి. రాష్ట్ర భూభాగంలో సగానికి పైగా వాటా కేవలం ఏడు కులాల పరిధిలోనే కేంద్రీకృతమై ఉండటం వర్తమాన సమాజంలో ఒక పెద్ద సంచలనంగా మారింది. జనాభా నిష్పత్తిలో తక్కువగా ఉన్నప్పటికీ వనరులపై ఆధిపత్యం చలాయించే వర్గాలు ఒకవైపు ఉంటే, భారీ జనాభా బలం ఉండి కూడా కనీసం సాగు భూమి కోసం అలమటించే శ్రమజీవులు మరొకవైపు కనిపిస్తున్నారు. ఈ వైరుధ్యం కేవలం ఒక గణాంకం మాత్రమే కాదు, దశాబ్దాల సామాజిక చరిత్రకు ప్రతిబింబం. రాష్ట్ర జనాభాలో కేవలం 4.8 శాతం మాత్రమే ఉన్న రెడ్డి సామాజిక వర్గం ఏకంగా 11.5 శాతం భూములను శాసిస్తుండటం గమనిస్తే, అధికారం మరియు ఆర్థిక వనరులు ఎక్కడ కేంద్రీకృతమై ఉన్నాయో స్పష్టంగా అర్థమవుతోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చక్రం నేటికీ పాత సామాజిక మూలాల చుట్టూనే తిరుగుతూ కొత్త తరం ఆలోచనలకు ఒక పెను సవాలు విసురుతోంది. భూమి అనేది కేవలం ఒక ఆస్తి మాత్రమే కాదు, అది సామాజిక గౌరవానికి,రాజకీయ బలానికి నిదర్శనం. అటువంటి కీలక వనరు పంపిణీలో ఇంతటి వ్యత్యాసం ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సమతుల్యత దెబ్బతింటోంది. ఒకవైపు భూస్వామ్య వ్యవస్థ అవశేషాలు కనిపిస్తుంటే, మరోవైపు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న కూలీల దీనగాథలు వినిపిస్తున్నాయి. సామాజిక బలాబలాల లెక్కల్లో మాదిగలు 10.3 శాతంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి వరుసలో ముదిరాజ్, లంబాడి, యాదవ, గౌడ్ వంటి వర్గాలు భారీ సంఖ్యలో ఉన్నప్పటికీ, మట్టిపై హక్కుల విషయంలో వీరంతా ఎంతో మిగతా 3లో..

## బీజేపీ నరనరాన తెలంగాణపై వ్యతిరేకత



- తెలంగాణ ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోల్చడం తగదు
- బీజేపీ నేతలు పదేపదే రాష్ట్ర అస్తిత్వాన్ని అవమానిస్తున్నారు
- తెలంగాణ దశాబ్దాల పోరాటం, బలిదానాల ఫలితం
- తోటి ఎంపీ విమర్శిస్తున్నా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు అడ్డుకోలేదు
- తేజస్వీ సూర్య వెంటనే తెలంగాణ ప్రజలకు సారీ చెప్పాలి
- అహంకార వ్యాఖ్యలను తెలంగాణ సమాజం క్షమించదు

03




## తెలంగాణపై తేజస్వి సూర్య విషం

- తెలంగాణపై విషం చిమ్మిన తేజస్వి సూర్య వెంటనే సారీ చెప్పాలి
- విభజనపై అసత్యాలు చెబుతూ చరిత్రను వక్రీకరిస్తున్నారు
- మోదీ నుంచి తేజస్వి వరకు అందరిదీ తెలంగాణపై అక్కసే
- తోటి ఎంపీ విమర్శిస్తుంటే బీజేపీ ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారు?
- ప్రజాకవి గద్దర్‌ను అవమానించడం అత్యంత దుర్మార్గం
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ప్రజలు సహించరు

03

## భూ భారతి చట్టం అమలు అట్టర్‌ఫ్లాప్

- చట్టం బాగున్నా క్షేత్రస్థాయిలో అమలు నెమ్మదిగా ఉంది
- అధికారాల వికేంద్రీకరణ లేక ఫైళ్లు కలెక్టర్ల వద్దే ఆగుతున్నాయి
- నేరుగా తీసుకోకుండా అధికారులు 'మీ-సేవ'కే పంపిస్తున్నారు
- పెండింగ్‌లో ఉన్న లక్షలాది దరఖాస్తులను ప్రభుత్వం క్లియర్ చేస్తోంది
- ధరణి డేటాను ఎన్ఐసికి అప్పగించి రికార్డులకు రక్షణ కల్పించారు
- రెవెన్యూ ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేసి గ్రామ సదస్సులు నిర్వహించాలి




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం భూముల పంచాయితీలు మళ్లీ మొదటికి వస్తున్నాయి. గత పాలకుల హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తలనొప్పుల నుంచి విముక్తి లభిస్తుందని ఆశించిన రైతులకు, కొత్తగా వచ్చిన 'భూ భారతి' చట్టం కూడా ఆశించిన స్థాయిలో ఊరటనివ్వడం లేదనే చర్చ మొదలైంది. దేశంలోనే అత్యుత్తమ చట్టంగా ప్రభుత్వం మిగతా 6లో..

## దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు

- ఈ బిల్లు దేశ ప్రజాస్వామ్యానికే గొప్ప విజయమన్న ప్రధాని
- డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు
- మహిళల స్వావలంబన ఉంటేనే 'వికసిత్ భారత్' సాధ్యమం
- మహిళా హక్కులను అడ్డుకునే వారిని ప్రజలు అస్సలు క్షమించరు
- బిల్లు క్రెడిట్ అందరిదీ అని, అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలన్నారు
- అవకాశం ఇస్తే మహిళలు దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు

02



## ఉస్మానియాలో ర్యాగింగ్.. మెడికో సూసైడ్

- ఉస్మానియా పీజీ విద్యార్థి సురేశ్ హాస్టల్‌లో ఆత్మహత్య
- మత్తు ఇంజక్షన్ అధిక మోతాదులో తీసుకోవడం వల్ల మృతి
- సీనియర్ల ర్యాగింగ్, వేధింపులే కారణమని కుటుంబ సభ్యుల ఆవేదన

05




## ఫిరాయింపుల పర్వంలో బిగ్ ట్విస్ట్

- పార్టీ మారలేదని నిరూపించుకోవాలని 9 మంది ఎమ్మెల్యేలకు హైకోర్టు ఆదేశం
- దానం, కడియం, పోచారం సహా తొమ్మిది మందికి నోటీసులు జారీ
- స్పీకర్ ఇచ్చిన క్లీన్ చిట్‌ను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ కోర్టుకు వెళ్ళింది
- పార్టీ మారినట్లు ఆధారాలున్నా చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ వాదన
- ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా కౌంటర్ దాఖలు చేయాలని సూచన
- ఈ కేసు తదుపరి విచారణ వచ్చే నెల 6వ తేదీకి వాయిదా పడింది

02




## బీజేపీకి తేజస్వి డ్యామేజ్

- విభజనను భారత్-పాక్ విడిపోవడంతో పోల్చిన తేజస్వి సూర్య
- ఈ వ్యాఖ్యలతో తెలంగాణ బీజేపీ ఎంపీలు ఆత్మరక్షణలో పడ్డారు
- ఆకాంక్షలను అవమానించారని కాంగ్రెస్, బీఆర్ఎస్ ధ్వజమెత్తాయి
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి నష్టం జరిగే ఛాన్స్
- అస్తిత్వ సెంటిమెంట్‌తో బీజేపీని విపక్షాలు టార్గెట్ చేస్తున్నాయి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉద్వేగాల కార్చిచ్చు రాజుకుంది. సాక్షాత్తూ పార్లమెంటు వేదికగా కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వివాదాస్పద మిగతా 3లో..

## ఉన్నతి ఆండ్ శిక్ష ఫౌండేషన్ కృషితోనే స్థలం కేటాయింపు




- ఎమ్మెల్యే కసిరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డిల సహకారంతోనే సాధ్యం
- ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలు
- తమకు అవకాశం కల్పించాలంటున్న ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి

07

# దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు

**విశాలభారతి, జాతీయం:**

మహిళా సాధికారత దిశగా దేశం వేస్తున్న అతిపెద్ద అడుగుగా మహిళా రిజర్వేషన్ల బిల్లును అభివర్ణించవచ్చు. భారత పార్లమెంటరీ చరిత్రలో ఒక నూతన శకాన్ని ఆవిష్కరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఈ బిల్లు ప్రాధాన్యతను అత్యంత స్పష్టంగా వివరించారు. వికసిత్ భారత్ అనే లక్ష్యం కేవలం భౌతికమైన మౌలిక సదుపాయాల కల్పనతోనే సాధ్యం కాదని, అందులో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన నొక్కి చెప్పారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, రైళ్లు నిర్మించడం మాత్రమే కాదు, దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలు స్వావలంబన సాధించినప్పుడే ఆ లక్ష్యం పరిపూర్ణమవుతుందని ఆయన ప్రసంగం ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. గత మూడు దశాబ్దాలుగా ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటూ సాగిన ఈ ప్రయాణం, ఇప్పుడు తార్కిక ముగింపునకు చేరుకోవడం గమనార్హం. ఈ బిల్లు అమలు విషయంలో ఎవరైనా రాజకీయం చేయాలని చూస్తే మహిళలు వారిని ఎప్పటికీ క్షమించరని ప్రధాని హెచ్చరించడం చర్చనీయాంశమైంది. గతంలో ఈ రిజర్వేషన్ల ప్రక్రియను ఎవరు అడ్డుకున్నారో, ఎవరు సాంకేతిక కారణాలు చూపి కాలయాపన చేశారో దేశ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మహిళల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, సమయం వచ్చినప్పుడు ఓటు రూపంలో మహిళలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని, దీనివల్ల ఏ ఒక్క పార్టీకి విజయం చేకూరడం కంటే దేశ ప్రజాస్వామ్యానికే గొప్ప గౌరవం దక్కుతుందని ఆయన విశ్లేషించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించే ప్రయత్నం చేస్తూ, డీలిమిటేషన్ వల్ల ఎవరికీ ఎలాంటి నష్టం జరగదని ప్రధాని హామీ ఇచ్చారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రాంతాల మధ్య విభజన రేఖలు గీసే రాజకీయాలను ఆయన తీవ్రంగా ఖండించారు. చిన్న రాష్ట్రమైనా, పెద్ద రాష్ట్రమైనా మా దృష్టిలో అన్నీ సమానమేనని, ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం



జాగ్రత్తలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. విభజన రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఇప్పటికే పక్కన పెట్టారని, దేశ సమగ్రత కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన సభ్యులకు విన్నవించారు. అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు సమానంగా అందాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా చాటిచెప్పారు.

మహిళలకు తగిన అవకాశాలు ఇస్తే వారు దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారనే నమ్మకాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఇప్పటికే తమ నాయకత్వ లక్షణాలను నిరూపించుకుంటున్నారని ఆయన ప్రశంసించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో రిజర్వేషన్ల వల్ల వచ్చిన రాజకీయ అవగాహన ఇప్పుడు జాతీయ స్థాయికి చేరాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా శక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల చట్టసభల్లో మహిళల గొంతు మరింత బలంగా వినిపిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఇది కేవలం ఒక వర్గానికి ఇచ్చే రాయితీ కాదని, అది వారి ప్రాథమిక హక్కు అని గుర్తుచేశారు. గత 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును ఆమోదించడం ద్వారా దేశం ఒక చారిత్రక ఘట్టానికి సాక్షిగా నిలిచింది. ఇన్నాళ్లుగా మహిళలు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటం వృథా పోలేదని, ఇప్పుడు వారు చట్టసభల్లో నిర్ణయాధికారాలు చేపట్టే రోజులు దగ్గరపడ్డాయని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం ఏ ఒక్క వ్యక్తిదో లేదా పార్టీదో కాదని, అందరి సహకారంతో సాధించిన విజయమని ఆయన పేర్కొన్నారు. క్రెడిట్ కోసం పాకులాడకుండా అన్ని పార్టీల నేతలు ఈ శుభసందర్భంలో పాలుపంచుకోవాలని, అందరి ఫొటోలు వేసుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన పెద్ద మనసుతో ప్రకటించారు. దేశ ప్రయోజనాలే పరమావధిగా సాగాలనే సంకల్పాన్ని ఆయన పునరుద్ఘాటించారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని మోదీ విశ్లేషించారు. మహిళలు సహజంగానే ఓర్పు, నేర్పు కలిగిన వారైనందున దేశ సమస్యలను పరిష్కరించడంలో వారు వినూత్న పద్ధతులను అవలంబిస్తారని కొనియాడారు. సాంకేతిక కారణాలు చూపి మహిళల ఎదుగుదలను అడ్డుకోవడం ఇకపై సాధ్యం కాదని, సమాజంలోని అన్ని రంగాలు మహిళా శక్తిని అంగీకరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. శక్తిసామర్థ్యాలు ఉన్నవారికి అవకాశం కల్పించడమే ప్రజాస్వామ్య అసలు ఉద్దేశమని, ఆ దిశగా ఈ బిల్లు ఒక గొప్ప పునాదిగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. యువత కూడా ఈ మార్పును ఆహ్వానించాలని కోరారు. మహిళల పురోగతిని కొన్ని పార్టీలు ఎందుకు అడ్డుకుంటున్నాయో అర్థం కావడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలకే భవిష్యత్తులో మనుగడ ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రాజకీయ పార్టీలు తమ ఆలోచనా ధోరణిని మార్చుకోవాలని, మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా భాగస్వాములుగా చూడాలని ఆయన సూచించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాబోయే తరాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన వివరించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. 2024 ఎన్నికల్లో ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదరడం ఒక శుభపరిణామమని మోదీ గుర్తుచేశారు. దీనివల్ల రాజకీయ లబ్ధి కంటే సామాజిక న్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో తమ సహకారాన్ని అందించాలని, మహిళల ఆశయాలను గౌరవించాలని ఆయన కోరారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో మహిళా సాధికారతను చూపించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఆయన చాటిచెప్పారు. వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి మహిళా ఒక శక్తిగా ఎదగాలని, అప్పుడే భారతదేశం ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకత్వ లక్షణాలు ఉన్న ప్రతి మహిళకు ఈ చట్టం ఒక రక్షణ కవచంలా మారుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో మహిళలు ఇప్పటికే సర్పంచులుగా, ఇతర పదవుల్లో రాణిస్తూ తమ పాలనా దక్షతను నిరూపించుకున్నారు. ఆ అనుభవం ఇప్పుడు అసెంబ్లీలు, పార్లమెంటులో కూడా ప్రతిఫలించాలని ప్రధాని కోరుకున్నారు. 33 శాతం రిజర్వేషన్ అనేది ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో మహిళలు అంతకు మించిన స్థానాలను అధిరోహిస్తారని ఆయన భరోసా ఇచ్చారు. సాంకేతికత, ఇతర రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు రాజకీయాల్లో కూడా తమదైన ముద్ర వేయాలని పిలుపునిచ్చారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, ఆ అద్భుతాలను చూసేందుకు దేశం ఎదురుచూస్తోందని ఆయన ఎంతో ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా భారతదేశం ప్రపంచానికి ఒక గొప్ప సందేశాన్ని పంపిందని ప్రధాని అన్నారు. మహిళల పట్ల గౌరవం, వారికి సమాన అవకాశాలు కల్పించడం మన సంస్కృతిలోనే ఉందని, దానిని చట్టబద్ధం చేయడం ద్వారా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన వివరించారు. ఎవరైతే రాజకీయ కోణంలోనే ఆలోచిస్తారో వారు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించాలని సూచించారు. మహిళల కలలను సాకారం చేసే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. దేశ భవిష్యత్తు మహిళల చేతుల్లో సురక్షితంగా ఉంటుందనే నమ్మకాన్ని ఆయన కలిగించారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన

**ప్రగతి ప్రణాళిక 99 రోజుల మండల సభ కార్యక్రమాలు**

**మహబూబాబాద్, విశాలభారతి:**

మండల కేంద్రంలోనీ ఆడిటోరియంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ హాజరయ్యారు. మండల సభలో పాల్గొన్న కౌన్సిలర్లు, గ్రామపంచాయతీ సర్పంచులు తమ పరిధిలోని ప్రజలు తమ పరిధిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. 12వ వార్డు కౌన్సిలర్ గౌతంరెడ్డి తమ వార్డు పరిధిలో సిసి రోడ్లు అంతర్గతనం అభివృద్ధి పనులు చేయవలసిందిగా కోరారు, వీరారం ఏడవ వార్డు లో బోర్ రిపేర్ చేయాలని కోరారు, బాల్య తండ సర్పంచ్ కెనాల్ పనులు పూర్తి చేయాలని కోరారు, నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలనీ కోరారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న 99 రోజుల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా (10) థీమ్ ల వారిగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రోడ్ సేఫ్టీ, హెల్మెట్ సీట్ బెల్ట్, రవాణా భద్రతపై ఈ వారం రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు ఒక అంశంపై జిల్లా ఎస్పీ శబరిష్, జిల్లా అధికారులు రవాణా శాఖ సిబ్బంది విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు, గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తమ ప్రాంతంలోని యువత చెడు సహవాసాలకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని అలాంటి సంఘటనలు ఏమైనా ఉంటే తెలియపరచి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే మరిపెడ ప్రాంతంలో ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఉండాలని సూచించారు, పట్టణంలోని క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తెలిపారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై ఎవరైనా సిబ్బంది గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లు ప్రజలను ఇబ్బంది పెట్టి డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, మరిపెడ మండలం లో ఇరిగేషన్, త్రాగునీరు, సానిటేషన్, హెల్త్ , ఎడ్యుకేషన్ తదితర అంశాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు, ఈ మండల సభలో పాల్గొని వివిధ సమస్యలను వినతులను సమర్పించిన వివరాలను స్వీకరించి వెంటనే పరిష్కరిస్తామని అట్టి సమాచారాన్ని తెలియపరచడం జరుగుతుందని అన్నారు,



వరి పంటలు కాకుండా ఇతర వాణిజ్య పంటల వైపు రైతులను ముగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలని, అధిక శాతం యూరియా వాడితే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు, కావున ప్రజా ప్రతినిధులు ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు, సేంద్రియ ఎరువుల వైపు రైతులు ముగ్గు చూపే విధంగా చూడాలని రైతులు కూడా బాధ్యత అధికంగా కెమికల్స్ ఫర్టిలైజర్స్ ను తగ్గించాలన్నారు, నానో యూరియా ఇతర ప్రత్యామ్నాయ మందులను వాడాలని సేంద్రియ ఎరువులు మంచివని తెలిపారు, ప్రతి ఒక్కరూ ఒక నిర్ణయం తీసుకొని ఆర్గానిక్ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, ఎస్పీ గారు ఎలాగైతే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో ప్రతి ఒక్కరు సర్పంచులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా నిర్ణయించుకుని సమాజం బాగు యువత సన్మార్గంలో నడవడానికి కంకణ బద్ధులై పని చేయాలన్నారు,

# సెగలు పుట్టిస్తున్న ఎండలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించిన తాజా నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భానుడు నిప్పులు కురిపించేందుకు సిద్ధమవుతున్నాడు. రానున్న ఐదు రోజుల కాలంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరగనుందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటి నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వేడి గాలుల ప్రభావం కూడా తీవ్రంగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ స్వీయ రక్షణ చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాలపై సూర్యప్రతాపం అధికంగా కనిపిస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో నిప్పుల కొలిమిని తలపించేలా పరిస్థితులు మారనున్నాయి. సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సైతం ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగే అవకాశం ఉంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుండి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే వీలుంది. భౌగోళిక పరిస్థితులు, పొడి గాలుల కదలికల వల్ల ఈ జిల్లాల్లో ఉక్కపోత తీవ్రత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేయనుంది. భానుడి భగభగలకు తోడు వడగాల్పులు వీచే అవకాశం ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా ఎండల తీవ్రత పెరిగినప్పుడు గాలిలో తేమ శాతం తగ్గి పొడి వాతావరణం ఏర్పడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రైతు కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే సిబ్బంది ఈ సమయంలో జాగ్రత్తగా ఉండటం అవసరం. చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవడం ద్వారా ప్రమాదాల బారి నుండి తప్పించుకోవచ్చు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా వేడి సెగలు తప్పేలా లేవు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 36 నుండి 40 డిగ్రీల మధ్య ఊగిసలాడే అవకాశం ఉంది. హైదరాబాద్ నగర పరిసరాల్లో సైతం కాంక్రీట్ కట్టడాల వల్ల వేడి తీవ్రత పెరిగి రాత్రి వేళల్లో కూడా ఉక్కపోత అధికంగా ఉంటుంది. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలి. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత గరిష్ఠంగా ఉంటుంది కాబట్టి అప్పుడు బయటకు రాకపోవడమే శ్రేయస్కరం. వాతావరణ కేంద్రం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులకు వెళ్లే వారి కోసం తగిన సదుపాయాలు కల్పించాలని



ఆదేశాలు జారీ అయ్యాయి. నీడ సౌకర్యంతో పాటు తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సైతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచింది. ఎండ తీవ్రత వల్ల కలిగే అనారోగ్య లక్షణాలను గుర్తించి తక్షణమే చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటున్నారు పశుగ్రాసం, పశువుల తాగునీటి విషయంలో రైతులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. పశువులను మధ్యాహ్నం వేళలో చెట్ల నీడన ఉంచడం వల్ల వాటికి వడదెబ్బ తగలకుండా చూడవచ్చు. వ్యవసాయ పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసుకోవడం ఉత్తమం. కూరగాయల తోటలు, పండ్ల తోటలకు నీటి తడులు అందించే సమయంలో జాగ్రత్తలు వహించాలి. నీటి ఆవిరి కాకుండా తుంపర్ల సేద్యం వంటి పద్ధతులను అనుసరించడం వల్ల తేమను కాపాడుకోవచ్చు. విద్యుత్ వినియోగం కూడా ఈ సమయంలో అధికంగా ఉంటుంది కాబట్టి పొదుపు పాటించాలి. శరీరాన్ని చల్లబరిచే పానీయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, రాగి జావ వంటి సహజ సిద్ధమైన పానీయాలు తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కృత్రిమ శీతల పానీయాలకు దూరంగా ఉండటం ఆరోగ్యానికి మంచిది. వేసవిలో లభించే పుచ్చకాయలు, తాటి ముంజలు వంటి పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. నూలు వస్త్రాలను ధరించడం ద్వారా చర్మ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. తలపాగా లేదా గొడుగు వాడటం ద్వారా నేరుగా ఎండ తగలకుండా చూసుకోవచ్చు. పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనదారులు ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా అక్కడక్కడా నీడ సౌకర్యాలు కల్పించేందుకు పురపాలక శాఖ ఆలోచిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చాలని కోరుతున్నారు. కార్యాలయాలకు వెళ్లే వారు నీటి బాటిళ్లను వెంట తీసుకెళ్లడం తప్పనిసరి. భవన నిర్మాణ రంగ కార్మికులు పని వేళలను మార్చుకోవడం ద్వారా ఎండ దెబ్బ నుండి తప్పించుకోవచ్చు. ఇంటి పైకప్పులపై చల్లదనం కోసం కూల్ పెయింట్లు వేసుకోవడం వంటి పద్ధతులు ప్రస్తుతం ప్రాచుర్యం పొందుతున్నాయి. పర్యావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో పచ్చదనం పెంచడంపై దృష్టి సారించాలి. అడవుల విస్తీర్ణం పెరగడం ద్వారా భవిష్యత్తులో ఉష్ణోగ్రతలను నియంత్రించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికి ఎండ తీవ్రతను తట్టుకోవడానికి సామాజిక అడవుల పెంపకం వంటి కార్యక్రమాలు దోహదపడతాయి. నీటి వనరులను పొదుపుగా వాడుకోవడం ద్వారా వేసవి కష్టాలను అధిగమించవచ్చు. వర్షపు నీటి సంరక్షణ పద్ధతులు పాటించడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి పర్యావరణం సమతుల్యంగా ఉంటుంది. వేడి గాలుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలి. రాబోయే కొద్ది రోజుల్లో ఎండలు మరింత ముదిరే సూచనలు ఉన్నందున విద్యా సంస్థల పనివేళల విషయంలో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉంది. విద్యార్థులు ఎండలో ఎక్కువగా తిరగకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు చెప్పాలి. పరీక్షల సమయం కావడంతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకూడదు. పాఠశాలల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి. గదుల్లో గాలి వెలుతురు ధారాళంగా వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించి తక్షణ సహాయం పొందేలా అవగాహన కల్పించాలి. వాతావరణ హెచ్చరికలను ప్రజలందరూ గమనిస్తూ తదనుగుణంగా తమ జీవనశైలిని మార్చుకోవాలి. ఎండల తీవ్రత కేవలం మనుషులపైనే కాకుండా మూగజీవాల మీద కూడా అధికంగా ఉంటుంది. ఇంటి పరిసరాల్లో పక్షులు, జంతువుల కోసం నీటి కుండలను ఉంచడం మంచి పద్ధతి. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వాతావరణ శాఖ బులిటెన్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మేలు. ఐదు రోజుల గండం గడిచే వరకు మనమందరం అప్రమత్తంగా ఉండి క్షేమంగా ఉందాం.

# ఫిరాయింపుల పర్వంలో బిగ్ ట్విస్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర రాజకీయాల్లో గత కొద్దికాలంగా అగ్గి రాజేస్తున్న శాసనసభ్యుల పార్టీ మార్పిడి ఉదంతం తాజాగా సరికొత్త మలుపు తిరిగింది. బీఆర్ఎస్ నుంచి అధికార హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న తొమ్మిది మంది ప్రజాప్రతినిధుల వ్యవహారంపై న్యాయస్థానం ఇవాళ అత్యంత ప్రాధాన్యత కలిగిన నిర్ణయం వెలువరించింది. ఈ మొత్తం వ్యవహారంలో అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, సంబంధిత ఎమ్మెల్యేలందరికీ నోటీసులు జారీ చేస్తూ తన వైఖరిని స్పష్టం చేసింది. ఈ పరిణామంతో అటు రాజకీయ వర్గాల్లోనూ, ఇటు న్యాయ వర్గాల్లోనూ తీవ్రస్థాయిలో ఉత్కంఠ నెలకొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత విలువలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అతిక్రమించారన్నది ప్రధాన ఆరోపణగా కనిపిస్తోంది. గతంలో బీఆర్ఎస్ గుర్తుపై విజయం సాధించిన దానం నాగేందర్, కడియం శ్రీహరి వంటి సీనియర్ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరడాన్ని ప్రతిపక్షం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదులు దాఖలయ్యాయి. అయితే అక్కడ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందన్న కారణంతో గులాబీ పార్టీ అగ్రనేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించడం, ఆపై దేశ అత్యున్నత ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలతో స్పీకర్ విచారణ ప్రక్రియను ప్రారంభించడం చకచకా జరిగిపోయాయి. శాసనసభాపతి నిర్వహించిన సుదీర్ఘ విచారణ పర్వంలో ఎమ్మెల్యేలందరూ తమ వాదనలను బలంగా వినిపించారు. తాము కేవలం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై మద్దతు తెలుపుతున్నామే తప్ప, సాంకేతికంగా పార్టీ మారలేదని వారు పేర్కొన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ వంటి కీలక నేతలు సైతం ఇదే తరహా వివరణను స్పీకర్‌కు అందజేశారు. ఇరుపక్షాల వాదనలను విన్న అనంతరం, పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు లభించలేదన్న కారణంతో స్పీకర్ తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్ ఇచ్చారు. ఈ నిర్ణయంతో సదరు ఎమ్మెల్యేలు ఊపిరి పీల్చుకున్నప్పటికీ, ప్రతిపక్షం మాత్రం దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. న్యాయం జరగలేదని భావించిన బీఆర్ఎస్ నాయకత్వం వెంటనే హైకోర్టు తలుపు తట్టింది. స్పీకర్ ఇచ్చిన రూలింగ్ రాజ్యాంగ విరుద్ధమని, బహిరంగంగా కండువా కప్పుకున్న దృశ్యాలు అందుబాటులో ఉన్నా క్లీన్‌చిట్ ఇవ్వడం అన్యాయమని పిటిషన్‌లో పేర్కొన్నారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ వంటి వారు ఇతర పార్టీ వేదికలపై కనిపించినా చర్యలు తీసుకోకపోవడాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఇవాళ విచారణ చేపట్టిన న్యాయమూర్తులు, ఫిర్యాదుదారులు సమర్పించిన ప్రాథమిక ఆధారాలను




పరిశీలించారు. ప్రతిపక్షం వాదనలో ఉన్న లోతును గమనించిన కోర్టు, ఈ కేసులో లోతైన విచారణ అవసరమని అభిప్రాయపడింది. ముఖ్యంగా అసెంబ్లీ స్పీకర్‌తో పాటు సంజయ్ కుమార్, తెల్లం వెంకట్రావు సహా తొమ్మిది మంది ఎమ్మెల్యేలు తమ వాదనలను లిఖితపూర్వకంగా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. తాము పార్టీ మారలేదన్న పక్షంలో, దానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. రాజకీయ ఫిరాయింపుల వల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటోందన్న ఆందోళనల నేపథ్యంలో, న్యాయస్థానం ఆదేశాలు అత్యంత కీలకంగా మారాయి. ఈ నోటీసుల ద్వారా ఎమ్మెల్యేలు ఇప్పుడు తమ రాజకీయ మనుగడను నిరూపించుకోవాల్సిన క్లిష్ట పరిస్థితిలో పడ్డారు. వచ్చే నెల 6వ తేదీకి విచారణను వాయిదా వేస్తూ కోర్టు తీసుకున్న నిర్ణయం ప్రతిపక్షానికి కొంత ఊరటనిచ్చే అంశమే. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదులు, స్పీకర్ నిర్ణయం తుది నిర్ణయమని, ఇందులో న్యాయస్థానాల జోక్యం పరిమితంగానే ఉండాలని కోరారు. అయితే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద షెడ్యూల్ 10 నిబంధనలను ఉల్లంఘించినప్పుడు కోర్టులు సమీక్షించవచ్చని పిటిషనర్లు గట్టిగా వాదించారు. దానం నాగేందర్ వంటి వారు లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఉదంతాన్ని కూడా న్యాయస్థానం ముందుంచారు. ఇలాంటి చర్యలు పార్టీ మార్పిడి కిందకే వస్తాయని, వీటిని ఉపేక్షిస్తే చట్టం నీరుగారిపోతుందని హెచ్చరించారు. ఈ వాదోపవాదాలు రాష్ట్ర రాజకీయాల్లో వేడిని మరింత పెంచాయి. ప్రస్తుతం కోర్టు నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి ప్రముఖులు ఉండటం గమనార్హం. గతంలో తానే స్పీకర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న ఆయన, ఇప్పుడు అదే హోదాలో ఉన్న వ్యక్తి ఇచ్చిన నిర్ణయంపై కోర్టులో సమాధానం చెప్పుకోవాల్సి రావడం చర్చనీయాంశమైంది. అరికెపూడి గాంధీకి పీఏసీ ఛైర్మన్ పదవి ఇవ్వడం వంటి అంశాలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించే అవకాశం ఉంది. ఇవన్నీ కేవలం పార్టీ మారడం వల్లనే సంభవించాయని వారు బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు ఇచ్చే కౌంటర్ అఫిడవిట్లలో ఏముంటుందనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ కేసు తుది ఫలితం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఒకవేళ కోర్టు ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఆదేశిస్తే, రాష్ట్రంలో ఉప ఎన్నికల నగారా మోగడం ఖాయం. ఒకేసారి ఇన్ని స్థానాల్లో ఎన్నికలు వస్తే అధికార పార్టీకి అది పెను సవాల్‌గా మారుతుంది. ఇటు ప్రతిపక్షానికి కూడా ఇది చావోరేవో తేల్చుకోవాల్సిన సమయం కానుంది. అందుకే ఇరువర్గాలు అత్యంత నైపుణ్యం కలిగిన న్యాయవాదులను రంగంలోకి దించి తమ వాదనలను వినిపిస్తున్నాయి. ప్రజలు కూడా ఈ పరిణామాలను అత్యంత ఆసక్తిగా గమనిస్తున్నారు. న్యాయస్థానం ఇవాళ జారీ చేసిన ఆదేశాల ప్రతిని స్పీకర్ కార్యాలయానికి చేరవేసే ప్రక్రియను పిటిషనర్లు వేగవంతం చేశారు. గతంలో అనేక రాష్ట్రాల్లో జరిగిన ఫిరాయింపుల కేసులను ఉదహరిస్తూ తమ వాదనలను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పక్షాల అస్తిత్వ పోరాటంలో భాగంగా సాగుతున్న ఈ న్యాయపోరాటం, ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలకు కూడా ఒక సందేశంగా నిలవనుంది. చట్ట సభల్లో మెజారిటీని కాపాడుకోవడానికి చేసే ప్రయత్నాలు రాజ్యాంగ పరిమితులకు లోబడి ఉండాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 6వ తేదీన జరిగే విచారణ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. అసెంబ్లీ వర్గాల్లోనూ ఈ పరిణామంపై భిన్నమైన చర్చలు సాగుతున్నాయి. స్పీకర్ స్వతంత్రంగా తీసుకున్న నిర్ణయాన్ని కోర్టులు సమీక్షించవచ్చా అనే పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఒకవైపు శాసన వ్యవస్థ, మరోవైపు న్యాయ వ్యవస్థ మధ్య సమతుల్యత దెబ్బతినకుండా ఈ కేసు పరిష్కారం కావాల్సి ఉంది. ఎమ్మెల్యేలు తమ వివరణను ఎంత వేగంగా అందజేస్తారనే దానిపై కేసు పురోగతి ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి అధికార పక్షం ఈ నోటీసులపై ఆచితూచి స్పందిస్తోంది. చట్టపరమైన ప్రక్రియను గౌరవిస్తామని, న్యాయస్థానంలోనే వాస్తవాలను వెల్లడిస్తామని ఎమ్మెల్యేల అనుచర వర్గం చెబుతోంది.

# మహిళా చారిత్రక బిల్లుకు వందనం

**మాజీ కార్పొరేటర్ పి. స్వరూప గౌడ్**

**సికింద్రాబాద్, విశాలభారతి:**

నారీ శక్తి వందన్ అధినియం దేశ చరిత్రలో ఒక కీలక మైలు రాయని గతంలోనే కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చారని మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ అన్నారు. మహిళల రాజకీయ సాధికారతను మరింత బలపరచాలనే సంకల్పంతో, 2029 నుంచి ఈ చట్టాన్ని అమలు చేయాలనే సవరణను కూడా మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిందని దీనితో పాటు డీలిమిటేషన్ ప్రక్రియను ముందుకు తీసుకు రావడం జరిగిందని స్వరూప గౌడ్ అన్నారు. గత 30 సంవత్సరాలుగా మహిళలు కలగంటున్న సమాన ప్రతినిధిత్వం ఈ చట్టంతో సాకారం కావడం జరిగిందని. 2008లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీసుకురావడానికి ప్రయత్నించిందని అయితే ఆ సమయంలో వారి మిత్ర పక్షాలైన జనతాదళ్, ఆర్జేడీ, సమాజ్ వాదీ పార్టీలు పార్లమెంట్‌లో బిల్లు ప్రతులను చించివేసి మహిళ చట్టాన్ని అగౌరపరుస్తూ అడ్డుకున్నాయని అలాంటి పరిస్థితుల్లో కూడా అప్పటి కాంగ్రెస్ నాయకత్వం, ముఖ్యంగా సోనియా గాంధీ , స్పష్టమైన వైఖరిని వ్యక్తం చేయలేదని స్వరూప గౌడ్ అన్నారు . అంతకుముందు రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్లు తీసుకువస్తామని హామీ ఇచ్చినా, అమలు కాలేదని ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రవర్తనను గమనిస్తే, వారు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్నట్టుగా స్పష్టంగా కనిపిస్తోందని . కొత్తకొత్త ప్రతిపాదనల పేరుతో ప్రజల




దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తూ, మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ, ఇండీ అలయెన్స్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ అన్నారు.



## ప్రజా పాలన ప్రగతిపై మండల స్థాయి సమీక్ష సమావేశం

**రూ.46.78 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ – 576 పొదుపు సంఘాలకు లబ్ధి**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో గురువారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో శివ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగిన ఈ సమావేశానికి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఆరోగ్య, విద్య, విద్యుత్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, పోలీస్, రవాణా, శిశు సంక్షేమ శాఖలతో పాటు ఇందిరా క్రాంతి పథకం అధికారులు తమ శాఖల పరిధిలో రోజువారీగా చేపడుతున్న అభివృద్ధి పనులను సమగ్రంగా వివరించారు. ప్రజా పాలనలో భాగంగా అమలవుతున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.మండలంలోని 14 గ్రామపంచాయతీల సర్పంచులు తమ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను వివరించి, భవిష్యత్తులో చేపట్టవలసిన పనులపై అధికారులకు సూచనలు అందజేశారు. గ్రామీణాభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే శాఖల మధ్య సమన్వయం అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాలకు భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తం 576 సంఘాలకు ₹46 కోట్ల 78 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి యు. శ్రీవాణి, తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి తుల్జ ప్రసాద్ లు సంయుక్తంగా ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వం గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది అవుతుందని, మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు రవీందర్ రెడ్డి,కోట ప్రభాకర్ రెడ్డి,గౌరీ శంకర చారి , మందుగులవిజయా శ్రీశైలం గౌడ్, అల్లే ఐలయ్య, వెంకటేష్ యాదవ్, కందికంటి విజయ్ కుమార్, బాలకిషన్ గౌడ్, ఉప్పు మాధవి నవీన్, నవనీత మహేష్,అంతటి హేమలత జంగయ్యగౌడ్, రాఘవేందర్ గౌడ్ , మేడిపల్లి ప్రియా చంద్ర శేఖర్, వార్డ్ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు మరియు పొదుపు సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడు కులాల చేతుల్లో భూమి

**మొదటిపేజీ తరువాయి**

వెనుకబడి ఉండటం విచారకరం. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 శాతం జనాభా గ్లోబల్ నగరాల వైపు అడుగులు వేస్తున్నా, పల్లెల్లో మిగిలిన 82 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు నేటికీ వ్యవసాయంపైనే తమ జీవనోపాధిని వెతుక్కుంటున్నాయి. ఆధునిక విద్యావంతులైన కుర్రాళ్లు ఐటీ రంగంలో మెరుస్తూ కొత్త శిఖరాలను అధిరోహిస్తుంటే, క్షేత్ర స్థాయిలో ఉన్న కష్టజీవులు మాత్రం తమకంటూ ఒక సెంటు భూమి ఎప్పుడు దక్కుతుందా అని కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. భూమి యాజమాన్యంపై జరిగిన లోతైన విశ్లేషణ కొన్ని అద్భుతమైన వాస్తవాలను సమాజం ముందు ఉంచింది. బీసీ వర్గాల్లో కురుమ కులస్థులు 62 శాతం కంటే ఎక్కువ మంది సొంత భూమి కలిగి ఉండి ఒక రకంగా ఆదర్శంగా నిలిచారు. గిరిజన తెగల్లో కోయ, లంబాడి వర్గాలు భూమి విషయంలో కొంత మెరుగైన స్థితిలో ఉన్నా, వారి యాజమాన్యం కేవలం ఐదు ఎకరాల లోపు మాత్రమే పరిమితమై ఉండటం గమనార్హం. ఆశ్చర్యకరంగా ఓసీ వర్గాలైన బ్రాహ్మణ, కోమటి, రాజులు దాదాపు 80 శాతం మందికి అసలు భూమి లేదని తేలింది. వీరంతా పాత తరం వ్యవసాయ వృత్తులను వదిలిపెట్టి వ్యాపారాలు, ఉద్యోగాల వైపు మళ్లడం వల్ల గ్రామీణ భూమిపై వారి పట్టు తగ్గిందని స్పష్టమవుతోంది. అయితే ఐదు నుండి ఇరవై ఎకరాల భూమి ఉన్న వారి సంఖ్య మాత్రం ఓసీ సామాజిక వర్గాల్లోనే ఎక్కువగా ఉంది. ఆస్తుల పంపిణీలో ఉన్న అసమానతలు కేవలం భూమి దగ్గరే ఆగకుండా కార్ల వాడకం వంటి భౌతిక సౌకర్యాల దగ్గర కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. బ్రాహ్మణ కుటుంబాల్లో 16.4 శాతం మంది సొంత వాహనాలు కలిగి ఉండగా, ఎస్టీ వర్గాల్లో కేవలం 0.2 శాతం మందికే కార్లు ఉన్నాయన్నది చేదు నిజం. ఓసీలు తమ ఆర్థిక స్థిరత్వంతో ఎస్సీ, ఎస్టీల కంటే ఐదు రెట్లు అధికంగా విలాసవంతమైన వస్తువులను అనుభవిస్తున్నారు. రాజులు, కమ్మ, కాపు, కోమటి, వెలమ వంటి వర్గాలు ఆధునిక జీవన శైలిలో దూసుకుపోతుంటే, సగటు రాష్ట్ర ప్రజల కార్ల వాడకం కేవలం 3.2 శాతంగానే నమోదు కావడం గమనార్హం. ఈ రకమైన వ్యత్యాసాలు ఆయా వర్గాల ఆర్థిక పరిపుష్టిని మరియు వారి కొనుగోలు శక్తిని ప్రపంచానికి చాటి చెబుతున్నాయి. గృహోపకరణాల వినియోగంలో కూడా మన సామాజిక స్థితిగతులు విస్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 22.6 శాతం ఇళ్లలో ఫ్రిడ్జ్ ఉన్నప్పటికీ, కోమటి, కమ్మ సామాజిక వర్గాల్లో ఆ సంఖ్య 42 శాతానికి పైగా ఉండటం విశేషం. రెడ్డి, వెలమ, బ్రాహ్మణ వర్గాలతో పాటు ఎస్సీ క్రిస్టియన్లు కూడా ఆధునిక సౌకర్యాల వైపు వేగంగా అడుగులు వేస్తున్నారు. డిజిటల్ విప్లవం వెల్లువెత్తుతున్న ఈ సమయంలో ఇటువంటి ప్రాథమిక వసతులు ఒక వర్గానికే పరిమితం కాకూడదు. ఆర్థిక వృద్ధి అనేది ప్రతి గడపకు చేరినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. జీవన ప్రమాణాలు పెరగడం అంటే కేవలం కొన్ని కుటుంబాల అభివృద్ధి కాదు, అది యావత్ సమాజం సాధించే సమగ్ర ఎదుగుదలగా మనం గుర్తించాలి. ఈ సమగ్ర సర్వే నివేదిక మనముందు ఒక సరికొత్త కర్తవ్యాన్ని ఉంచింది. విద్యాసంస్థల్లో ప్రవేశాల నుండి ఉన్నత ఉద్యోగాల వరకు అంతరాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం చదువుల్లో కేవలం కొన్ని వర్గాలే ముందుండటం వల్ల భవిష్యత్తులో ఈ ఆర్థిక గ్యాప్ ఇంకా పెరిగే ప్రమాదం పొంచి ఉంది. వనరుల పంపిణీలో సమానత్వం లేకపోతే కేవలం గణాంకాల్లో కనిపించే అభివృద్ధికి అర్థం ఉండదు. పట్టణాలకు వలసలు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో, ప్రభుత్వం ప్రతి సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను రూపొందించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న వారికి కూడా ఆర్థిక ఫలాలు అందినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. నేటి తరానికి ఈ అంకెలు ఒక మేలుకొలుపు వంటివి. సామాజిక న్యాయం అనేది కేవలం నినాదాలకే పరిమితం కాకుండా ఆచరణలోకి రావాల్సిన అవసరం ఉంది. కేవలం భూమి మాత్రమే కాకుండా విద్యా, వైద్య రంగాలు కూడా అందరికీ సమానంగా అందుబాటులోకి రావాలి. కొన్ని వర్గాలు వందల ఏళ్లుగా అనుభవిస్తున్న ప్రయోజనాలు ఇప్పటికీ కొనసాగుతుంటే, మరికొన్ని వర్గాలు కనీస అవసరాల కోసం పోరాటం చేయాల్సి వస్తోంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి శాస్త్రీయమైన పద్ధతిలో వనరుల పునఃపంపిణీ జరగాలి. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం వల్ల కూడా సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా పుంజుకునే అవకాశం ఉంటుంది. అప్పుడే సమాజంలో ఆశించిన మార్పు వస్తుంది.




# తెలంగాణపై తేజస్వి సూర్య విషం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర అస్తిత్వాన్ని, కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తక్షణమే క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పార్లమెంటు వేదికగా తెలంగాణ ఏర్పాటును అవమానించడం చూస్తుంటే భారతీయ జనతా పార్టీకి ఈ ప్రాంతం పట్ల ఉన్న వివక్ష మరోసారి బయటపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది బలిదానాల ఫలితంగా సిద్ధించిన రాష్ట్రాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని ఆయన తేల్చి చెప్పారు. యూపీఏ ప్రభుత్వం ఎంతో మేధో మథనం జరిపి, అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసిందని మంత్రి గుర్తు చేశారు. ఇది ప్రజల చిరకాల స్వప్నమని, రాజ్యాంగబద్ధంగా జరిగిన ప్రక్రియను తక్కువ చేసి మాట్లాడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు. ఒక బాధ్యతాయుతమైన ఎంపీ పదవిలో ఉండి చరిత్రను వక్రీకరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా మాట్లాడటం బీజేపీ నైజంగా మారిందని ధ్వజమెత్తారు. బ్రిటిష్ ఇండియా విభజన కంటే ఆంధ్రా తెలంగాణ విభజన దారుణమని తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమైనవని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో జరిగిన మారణహోమాన్ని, ఆస్తుల విధ్వంసాన్ని తెలంగాణ ఏర్పాటుతో పోల్చడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. శాంతియుత మార్గంలో, పార్లమెంటరీ పద్ధతుల్లో జరిగిన విభజనను వక్రీకరిస్తూ విషం చిమ్మడం ద్వారా దక్షిణ భారతాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహించారు. ఈ తరహా వ్యాఖ్యలు సమాజంలో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే రాజకీయ అన్యాయంపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ సాగుతోందని మంత్రి వివరించారు. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరిగితే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నష్టపోతాయనే ఆందోళన అందరిలోనూ ఉందని చెప్పారు. ఇటువంటి కీలకమైన అంశంపై నిర్మాణాత్మకమైన చర్చ జరపాల్సింది పోయి, అనవసరంగా తెలంగాణ రాష్ట్ర అస్తిత్వంపై దాడి చేయడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణపై నిరంతరం అక్కసు వెళ్లగక్కడం బీజేపీకి అలవాటుగా మారిందని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సమయం దొరికినప్పుడల్లా ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా ప్రజల భావోద్వేగాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఏర్పాటుపై ఎంపీ చేసిన వ్యాఖ్యల పట్ల తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తమ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరుస్తుంటే మౌనంగా ఉండటం వారి బానిస మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ప్రజాకవి గద్దర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం తెలంగాణ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి గుర్తు చేశారు. ఉద్యమానికి ఊపిరి పోసి, తన పాటలతో కోట్లాది మందిని చైతన్యపరిచిన మహనీయుడిని అవమానించడం అంటే తెలంగాణ సంస్కృతిని అవమానించడమేనని స్పష్టం చేశారు. గద్దర్ వంటి ప్రజానేతలను కించపరిచే స్థాయికి బీజేపీ దిగజారడం బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి వరుస ఘటనలు చూస్తుంటే తెలంగాణ అంటేనే బీజేపీకి గిట్టడం లేదని అర్థమవుతోందని అభిప్రాయపడ్డారు. గతంలో స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ సైతం పార్లమెంటులోనే తెలంగాణ ఏర్పాటును తప్పుబట్టేలా మాట్లాడిన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని మంత్రి గుర్తు చేశారు. తల్లిని చంపి బిడ్డను వేరు చేశారంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యలు ఆనాడు పెను దుమారాన్ని రేపాయని చెప్పారు. ఇప్పుడు తేజస్వి సూర్య కూడా అదే బాటలో నడుస్తూ తెలంగాణపై తన విద్వేషాన్ని బయటపెట్టారని విమర్శించారు. అగ్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు అందరూ తెలంగాణను ఒక శత్రువులా చూస్తున్నారని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలపై జనాభా నియంత్రణ పేరుతో శిక్ష వేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. తెలంగాణ పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా నిధులు సమకూరుస్తున్నా, తిరిగి వచ్చేది మాత్రం చాలా తక్కువని గణాంకాలతో వివరించారు. ఆర్థిక వివక్షతో పాటు ఇప్పుడు రాజకీయ వివక్షకు కూడా బీజేపీ తెరలేపిందని ఆరోపించారు. రాష్ట్రాల హక్కులను కాలరాయడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని తేల్చి చెప్పారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలు ఎవరు చేసినా సహించే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. పోరాటాల గడ్డపై పుట్టిన బిడ్డలు తమ అస్తిత్వంపై దాడి జరుగుతుంటే చూస్తూ ఊరుకోరని పేర్కొన్నారు. తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడమే కాకుండా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తెలంగాణ పట్ల ఇలాంటి విషపూరిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ నేతలు తమ వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని చెప్పారు. తెలంగాణ కీర్తిని దశదిశలా చాటిన మహనీయులను, ఈ గడ్డ కోసం ప్రాణాలర్పించిన అమరులను కించపరిచేలా మాట్లాడే నేతలకు ఇక్కడ తిరిగే అర్హత లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజకీయ లబ్ధి కోసం భావోద్వేగాలను వాడుకోవడం మానుకోవాలని సూచించారు. దేశ సార్వభౌమాధికారాన్ని, ప్రాంతీయ అస్తిత్వాలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఏర్పాటు అనేది ఒక చారిత్రక సత్యమని, దానిని మార్చడం ఎవరి తరము కాదని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని కోరారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు పొందాలని చూడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని, ఇటువంటి విమర్శలు తమను ఏమాత్రం వెనక్కు నెట్టలేవని చెప్పారు. ఎంపీ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని, తక్షణమే బీజేపీ తన తప్పును ఒప్పుకోవాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.



# బీజేపీ నరనరాన తెలంగాణపై వ్యతిరేకత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీజేపీ నేతలు పార్లమెంటు వేదికగా తెలంగాణ అస్తిత్వంపై తమకున్న ద్వేషాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటును భారత్‌పాకిస్థాన్ విభజనతో పోల్చడం ఆ పార్టీ నేతల అహంకారానికి, మూర్ఖత్వానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను, అమరవీరుల బలిదానాలను కించపరిచేలా సాగుతున్న ఈ వ్యాఖ్యలను అనాగరిక చర్యలుగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి తెలంగాణ వ్యతిరేక ధోరణిని రాష్ట్ర సమాజం ఎన్నటికీ క్షమించదని, భాజపా నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రధానమంత్రి నుంచి మొదలుకొని సాధారణ ఎంపీ వరకు ప్రతి ఒక్కరు ఈ ప్రాంతంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. గతంలో పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్రాన్ని ఇచ్చారంటూ సాక్షాత్తూ ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు తేజస్వి సూర్య వంటి యువ నేతలు సైతం అదే బాటలో నడుస్తూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. పదేపదే ఈ గడ్డపై వివక్ష చూపుతున్న వారిని చరిత్రహీనులుగా ప్రజలు గుర్తిస్తారని ఆయన హెచ్చరించారు. అమరవీరుల త్యాగఫలంతో సిద్ధించిన రాష్ట్రాన్ని అవమానించడం అంటే ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని ఆయన స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన ప్రజాస్వామ్య పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదంతో పోల్చడం బీజేపీ కుసంస్కారానికి పరాకాష్ట అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ఏ ఒక్కరి భిక్ష వల్లనో లేక దయాదాక్షిణ్యాల వల్లనో ఏర్పడలేదని ఆయన పునరుద్ఘాటించారు. లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి తమ అస్తిత్వం కోసం శాంతియుతంగా కొట్లాడి సాధించుకున్న ఫలితమిదని గుర్తు చేశారు. అటువంటి పవిత్రమైన ఉద్యమాన్ని మతపరమైన విభజనతో ముడిపెట్టడం ద్వారా భాజపా తన అసలు నైజాన్ని ప్రదర్శించుకుందని ఆయన నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. పార్లమెంటులో తోటి సభ్యుడు రాష్ట్రాన్ని కించపరుస్తున్నా తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపకపోవడం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. స్వరాష్ట్ర గౌరవం మంటగలుస్తున్నా పదవుల కోసం మౌనంగా ఉండిపోవడం దారుణమని ఆయన ఆక్షేపించారు. గల్లీలో గొప్పలు చెప్పుకునే ఈ నేతలు ఢిల్లీలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆయన మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నికైన వీరు తమ గడ్డకు జరుగుతున్న అవమానాన్ని అడ్డుకోలేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని ఆయన విశ్లేషించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే వీరికి ముఖ్యమని తేలిపోయిందని ఆయన విమర్శించారు. కేవలం బీజేపీ ఎంపీలే కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు సైతం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. తేజస్వి సూర్య చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను ఖండించడంలో హస్తం పార్టీ నేతలు ఘోరంగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అధికారంలో ఉన్నామని చెప్పుకునే వీరు పార్లమెంటులో రాష్ట్ర గళాన్ని వినిపించడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రెండు జాతీయ పార్టీలు కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు పరోక్షంగా సహకరిస్తున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ వైఖరిని రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు భారతీయ జనతా పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆ వ్యాఖ్యలను సదరు నేత వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఆ మాటలను ఆ పార్టీ అధికారిక విధానంగానే భావించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దేశంలోని ఒక రాష్ట్రాన్ని పాకిస్థాన్ విభజనతో పోల్చడం అంటే రాజ్యాంగ విలువలనే తుంగలో తొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి విచ్ఛిన్నకర ఆలోచనలు కలిగిన నేతలు చట్టసభలకు వెళ్లడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సమాజం తన ఆత్మగౌరవ పోరాటంలో ఎన్నడూ వెనక్కి తగ్గలేదని కేటీఆర్ వివరించారు. నిజాం నిరంకుశత్వం నుంచి మలిదశ ఉద్యమం వరకు ప్రతి సందర్భంలోనూ పౌరులు తమ వీరత్వాన్ని చాటారని కొనియాడారు. అటువంటి పోరాట స్ఫూర్తిని బీజేపీ నేతలు తక్కువ అంచనా వేస్తున్నారని ఆయన విమర్శించారు. విషం చిమ్మే వ్యాఖ్యలతో ప్రజల మధ్య గోడలు కట్టాలని చూస్తే అవి వారి రాజకీయ పతనానికే దారితీస్తాయని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతున్న తరుణంలో ఇలాంటి అడ్డంకులు సృష్టించడం భావ్యం కాదని ఆయన హితవు పలికారు. భాజపా నాయకత్వం ఒక పథకం ప్రకారమే తెలంగాణపై వ్యతిరేకతను ప్రచారం చేస్తోందని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం నీతులు చెప్పే వీరు సభలోకి వెళ్లగానే అసలు రంగు బయట పెడుతున్నారని ఆయన విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల, ముఖ్యంగా తెలంగాణ పట్ల కేంద్రంలోని పెద్దలకు ఉన్న వివక్షకు తేజస్వి సూర్య మాటలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. నిధులను నిలిపివేయడం కాకుండా ఇప్పుడు అస్తిత్వం మీద కూడా దాడులకు దిగడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దౌర్జన్యపూరిత ధోరణిపై సమైక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు ఆమోదంతోనే జరిగిందని కేటీఆర్ స్పష్టం చేశారు. చట్టబద్ధంగా ఏర్పడిన వ్యవస్థను అక్రమంగా చిత్రించడం అంటే పార్లమెంటునే కించపరచడమని ఆయన వివరించారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన గర్వంగా చెప్పారు. అలాంటి ప్రగతిశీల రాష్ట్రాన్ని విషాదకర ఘటనలతో పోల్చడం వెనుక ఉన్న కుట్రను జనం గ్రహించాలని కోరారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలపై అసూయతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విశ్లేషించారు. అహంకారపూరిత ధోరణిని ప్రజలే అడ్డుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ తెలంగాణ కీర్తిని దశదిశలా చాటాల్సిన బాధ్యత అందరిపైన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ రాష్ట్ర గౌరవం విషయంలో రాజీ పడకూడదని ఆయన హితవు పలికారు. కానీ బీజేపీ నేతలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం సొంత గడ్డను కించపరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి పౌరుడు బీజేపీ నేతలను ఈ విషయంలో నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు లోపల చేసిన ఈ దారుణ వ్యాఖ్యలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. భాజపా తన తెలంగాణ వ్యతిరేక విధానాలను మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటులో జరిగిన ఈ ఘటన కేవలం ఒక ఎంపీ వ్యక్తిగత వ్యాఖ్యగా చూడలేమని కేటీఆర్ విశ్లేషించారు. ఇది ఒక వ్యవస్థీకృత ఆలోచనలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైన ఎంపీలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడలేని వారు ప్రాతినిధ్యం వహించడానికి అనర్హులని ఆయన ఘాటుగా విమర్శించారు. మొత్తానికి ఈ వివాదం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి పుట్టించింది. హక్కుల కోసం సాగే పోరాటం నిరంతరం కొనసాగుతుందని కేటీఆర్ తన ప్రకటనను ముగించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతిపక్షాలు గుణపాఠం నేర్చుకోవాలని ఆయన సూచించారు.



# బీజేపీకి 'తేజస్వి' డ్యామేజ్

**మొదటిపేజీ తరువాయి**

వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకత్వానికి మింగుడుపడని వ్యవహారంగా మారాయి. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిన చందంగా, ఎక్కడో కర్ణాటక నేత చేసిన వ్యాఖ్యలు ఇక్కడి ఎంపీలను తీవ్ర ఆత్మరక్షణలోకి నెట్టేశాయి. లోక్‌సభలో చర్చ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనను భారత్‌పాకిస్థాన్ విభజనతో పోల్చడం ద్వారా ఆయన ఒకే దెబ్బకు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, దశాబ్దాల పోరాటాన్ని తక్కువ చేసినట్లయిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో సొంత పార్టీ ఎంపీని సమర్థించలేక, అలాగని వ్యతిరేకించి అధిష్టానం ఆగ్రహానికి గురికాలేక రాష్ట్రంలోని ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఇప్పుడు దారుణమైన సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. గతంలోనే ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ "తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు" అంటూ విభజన ప్రక్రియను తప్పుబట్టిన తీరుపై ఇక్కడ తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు దానికి కొనసాగింపుగా ఒక యువ ఎంపీ ఏకంగా దేశ విభజన నాటి రక్తపాతంతో పోల్చడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. అరవై ఏళ్ల ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ రాష్ట్రాన్ని ఒక శత్రు దేశ విభజనతో పోల్చడం వెనుక అసలు ఉద్దేశం ఏంటని తెలంగాణ సమాజం ప్రశ్నిస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో బలపడాలని చూస్తున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు పార్టీ పునాదులనే కదిలించే ప్రమాదం ఉందని క్షేత్రస్థాయి కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ సెంటిమెంట్ విషయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా ఇక్కడి ప్రజలు క్షమించరనే సత్యాన్ని బీజేపీ నాయకత్వం విస్మరిస్తోందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఇద్దరు నేతలతో పాటు ఇతర ఎంపీలకు ఇది ఒక పెద్ద తలనొప్పిగా మారింది. రాబోయే ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని అమిత్ షా వంటి అగ్రనేతలు హామీలు ఇస్తున్నా, తేజస్వి సూర్య వ్యాఖ్యలు ఆ ఆశలపై నీళ్లు చల్లినట్లు కనిపిస్తున్నాయి. ఒకవైపు తెలంగాణ అభివృద్ధికి తామే కట్టుబడి ఉన్నామని చెబుతూనే, మరోవైపు రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం వల్ల ప్రజల్లోకి వెళ్లే సంకేతాలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ వ్యాఖ్యలను వ్యక్తిగతమని కొట్టిపారేయడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది, ఎందుకంటే అవి అత్యున్నత చట్టసభలో అధికారికంగా చేసిన ప్రసంగంలో భాగం కావడమే ఇందుకు ప్రధాన కారణం. త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ వంటి కాస్మోపాలిటన్ నగరంలో స్థిరపడిన ఆంధ్ర ప్రాంతం వారితో పాటు తెలంగాణ వాదులు కూడా ఈ పోలికను తీవ్రంగా పరిగణిస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగి, మేయర్ పీఠంపై కన్నేసిన బీజేపీకి ఈ వివాదం పెను సవాలుగా మారింది. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని అస్త్రంగా చేసుకుంటే జవాబు చెప్పుకోలేక నేతలు చెమటలు పట్టడం ఖాయం. ఆ ఎంపీకి అవగాహన లేదని సర్దిచెప్పడమా లేక ఆయన మాటలను తీవ్రంగా ఖండించడమా అన్నది తేల్చుకోలేక రాష్ట్ర నాయకత్వం సన్నాయి నొక్కులు నొక్కుతోంది. చరిత్రను గమనిస్తే, తెలంగాణ ఏర్పాటును సమర్థిస్తూ నాలుగు దశాబ్దాల క్రితమే కాకినాడ తీర్మానం చేసిన ఘనత తమదేనని బీజేపీ చెప్పుకుంటుంది. 'ఒక ఓటు రెండు రాష్ట్రాలు' అనే నినాదంతో ప్రజల మద్దతు కూడగట్టిన చరిత్ర ఆ పార్టీకి ఉంది. దివంగత సుష్మా స్వరాజ్ పార్లమెంటులో తెలంగాణ తరపున గళమెత్తి 'చిన్నమ్మ'గా ఇక్కడి ప్రజల గుండెల్లో నిలిచారు. అయితే అప్పట్లో ఉన్న ఆ సానుకూలతను ప్రస్తుత నేతల అనాలోచిత వ్యాఖ్యలు తుడిచిపెట్టేలా ఉన్నాయి. నాడు ప్రధాని మోదీ మాటలు, నేడు ఒక సాధారణ ఎంపీ పోలికలు అన్నీ కలిసి తెలంగాణ ఏర్పాటు పట్ల బీజేపీకి మొదటి నుంచీ అయిష్టత ఉందనే భావనను ప్రజల్లో గట్టిగా నాటుతున్నాయి. ఈ పరిణామం అటు అధికార కాంగ్రెస్‌కు, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు బలమైన రాజకీయ ఆయుధాన్ని అందించింది. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు వంటి నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవులను త్యాగం చేసిన నేపథ్యం ఉన్న వీరు, రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరిస్తే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నారు. కేవలం రాజకీయ విమర్శలతోనే కాకుండా, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు ఇలాంటి వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగిస్తారా లేక పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుందా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సైతం ఈ అంశంపై గట్టిగానే స్పందించారు. పార్లమెంటరీ కమిటీ ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకోవాలని వారు కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని విదేశీ విభజనతో పోల్చడం అంటే కోట్లాది మంది ప్రజలను అవమానించడమేనని వారు వాదిస్తున్నారు.



## దళిత రత్న అవార్డు అందుకున్న ఉదయ్



**మోత్కూరు,విశాలభారతి:** విద్యార్థి యువజన ప్రజా సమస్యలే పరిష్కారంతో పాటు దళిత జాతి అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న తనను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత రత్న అవార్డు ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం పట్ల మోత్కూరు పట్టణానికి చెందిన కూరెళ్ళ ఉదయ్ సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ తాను తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టి ఎస్ ఎస్ ఏ ) లో గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అణగారిన వర్గాల విద్యార్థుల కోసం గత కొన్నేళ్లుగా పోరాటాలు చేస్తున్నానని తెలిపారు. తన సేవలను గుర్తించి అంబేద్కర్ జయంతి ఉత్సవాల చైర్మెన్, రాష్ట సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కు వైస్ చైర్మెన్ సుదర్శన్ బాబు చేతులమీదుగా ఈ నెల 15న రవీంద్ర భారతిలో దళిత రత్న అవార్డు అందించారని తెలిపారు. తన ఈ అవార్డు రావడానికి సహకరించిన టి ఎస్ ఎస్ ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్‌లకు ఉదయ్ కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి పార్టీకి తెలంగాణపై చిత్తశుద్ధి లేదని నిరూపణ

- **తుమ్మల నాగరాజురెడ్డి**



**చిట్యాల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపణ అయిందని బిఆర్ఎస్ పార్టీ చిట్యాల మండలం యువజన సంఘం మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి ఘాటు స్పందించారు.పార్లమెంటు సాక్షిగా భారతదేశం పాకిస్తాన్ విభజించినట్టుగా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రాన్ని వేరు చేశారని కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడడం రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని తెలిపారు. ఆయన మాటలు తెలంగాణ ప్రజలను అవమానించే విధంగా ఉన్నాయని,తెలంగాణ ప్రజల బెషారత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి అధిష్టానం సదరు ఎంపీపై బహిష్కరణ వేటు వేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ దేశాన్ని విభజించు పాలించు అనే పద్ధతిలో పరిపాలన చేస్తున్నటువంటి బిజెపి నాయకత్వం తెలంగాణ నుంచి ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే ఒక్క ఎక్స్ప్రెస్ హైవే ఇవ్వకుండా ఒక పెద్ద ప్రాజెక్టులు పెట్టకుండా వివక్షత చూపించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం ప్రజలను అవమానించే విధంగా మాట్లాడితే సహించేది లేదని బిజెపికి తెలంగాణలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్రంపై చేసినటువంటి వాక్యాలు అభ్యంతరకరమని అవమానకరమనీ ఆయన రాజకీయ అవగాహన లేని తనానికి సంకేతం అని అన్నారు. కర్ణాటక బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్రంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలకే ధాన్యం అమ్మాలి



**ఆలేరు,విశాలభారతి:** ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకూడదని జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి రైతులకు సూచించారు. గురువారం ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, గన్ని బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించేలా సౌకర్యాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, ఏఎంసీ డైరెక్టర్ కిష్టయ్య, ఏపీఎం సత్యనారాయణ, సీసీ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టెక్నికల్ అసిస్టెంట్ చారి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మమత, ఉపసర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీను, నరేష్, బాలరాజు, సీసీ ఆనంద్, ఏఈఓ భార్గవి, గ్రామ శాఖ అధ్యక్షులు చిల్కు నాగరాజు, రమ, శ్రీలత, రామ్ నర్సయ్య, సరిత, భాగ్య, సాఫియా, రాణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కురవి విశాలభారతి:** కురవి మండలం బాల్య తండా గ్రామ పంచాయతికి చెందిన భూక్య విజయ్ కుమార్ గత కొన్ని రోజులుగా మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల బ్రెయిన్ మరియు న్యూరో శస్త్రచికిత్స చేయించుకొని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డి.ఎస్. రెడ్యానాయక్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సహాయం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని రెడ్యానాయక్ హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, చికిత్స తర్వాత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి నాయక్, బాల్య తండా సర్పంచ్ సునీత రాందాస్, ఉప సర్పంచ్ భానోత్ యాకయ్య, మల్లెపాక మధు, జాటోత్ కొండయ్య, భూక్య వెంకన్న, భూక్య చంద్రశేఖర్, భూక్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన–ప్రగతి సమావేశం నిర్వహణ



**యాదాద్రి భువనగిరి జిల్లా, విశాలభారతి:** జిల్లాలోని పోచంపల్లి మండలం బాలాజీ గార్డెన్స్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణపై మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన, శాఖల ప్రగతి సమీక్ష, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్య, వైద్య, సాగునీరు, రేషన్ కార్డుల వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదనంగా అర్హులకు ప్యాడి క్లినర్ యంత్రాలు పంపిణీ చేయడంతో పాటు షాదీ ముబాకర్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అభిద్ నగర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోటకొండూర్, విశాలభారతి:** మోటకొండూరు మండలంలోని అభిద్ నగర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆలేరు ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి నాయిని అమరావతి రాంచేంద్ర రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల ఎమ్మార్వో రాజేందర్, ఆర్ ఐ రామారావు ముఖ్య అతిథిగా హాజరై రైతులు ప్రభుత్వ విధానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలేరు సహకార కోఆపరేటివ్ బ్యాంక్ వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ సాయిరెడ్డి కృష్ణారెడ్డి , వార్డు సభ్యులు సంగు రవీందర్ రెడ్డి, సంగు మంజుల శ్రీనివాస్ రెడ్డి, యెగామటి నర్సి రెడ్డి , నాయిని జానమ్మ, సామ అజంతా రవీందర్ రెడ్డి , అమ్మనబోలు సర్పంచ్ మామిడి నర్సమ్మ మల్లయ్య, ఉప్పసర్పంచ్ కోలా కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలి

- **99 రోజుల ప్రజా పాలన సమీక్షలలో కలెక్టర్ భాస్కరరావు**



**ఆలేరు,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి పి. వెంకట రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై విభాగాల వారీగా సమగ్ర సమీక్ష చేపట్టారు. రెవెన్యూ, విద్యాశాఖ, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్, విద్యుత్, పోలీస్ శాఖలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరా కాంతి పథకం, చేయూత పింఛన్ల అమలు స్థితిగతులపై అధికారులు వివరాలు అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు సమయానికి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ నిర్ణీత కాలవ్యవధిలో లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామాల్లో ప్రగతి ప్రణాళిక అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలనే సంకల్పాన్ని సమావేశం అనంతరం అధికారులు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆలేరు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తహసీల్దార్ వై. ఆంజనేయులు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, మండల పంచాయతీ అధికారి అనురాధ దేవి, పర్యవేక్షకులు కె. హరిత దేవి, వ్యవసాయ జిల్లా అధికారి వెంకటరామిరెడ్డి, ఆలేరు ఎస్‌హెచ్‌ఓ యాలాద్రి, ఈజీఎస్ టెక్నికల్ ఇంజనీర్ రామచంద్రయ్య చారి, ఏపిఎం సత్యనారాయణ, మండల ఏవో శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి చైతన్య, పంచాయతీరాజ్ ఏఈ నవ్య, మిషన్ భగీరథ ఏఈ సుప్రియతో పాటు మండలంలోని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం రైతు వేదికలో ప్రజపాలన ప్రగతి నివేదిక సమావేశం



**బయ్యారం, విశాలభారతి:** బయ్యారం మండల కేంద్రంలోని రైతు వేదికలో "ప్రజపాలన - ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ మరియు మండల రెవెన్యూ అధికారి నాగరాజు హాజరై కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గతంలో తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో ఏర్పాటు చేసిన మంచినీటి బావి వల్ల ప్రజలకు ఉపశమనం లభించిందని తెలిపారు. అలాగే, ఉమ్మడి పంచాయతీగా ఉన్నప్పుడు బయ్యారం మరియు జెగ్గుతండాకు రెండు వాటర్ ట్యాంకులు ఉండేవని, జెగ్గుతండా ప్రత్యేక పంచాయతీగా ఏర్పడిన తర్వాత బయ్యారం పంచాయతీలో రంగాపురం, బయ్యారం, ఎస్సీ కాలనీ ప్రాంతాలకు మూడు వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ ఒకే పైపులైన్ ద్వారా నీరు సరఫరా జరుగుతోందని వివరించారు. దీంతో ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మూడు ట్యాంకులకు వేర్వేరు పైపులైన్‌లు ఏర్పాటు చేసి ప్రతి ప్రాంతానికి సమర్థవంతంగా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు ప్రత్యేక అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీపై గ్రామ ప్రజల తరపున సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సెక్రటరీలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సత్యవతిని పరామర్శించిన మంత్రి పొంగులేటి

- **పోతిరెడ్డి దంపతులను ఆశీర్వదించిన పొంగలేటి**
- **పోతిరెడ్డి బలం బలగానికి ఫిదా అయినా పొంగులేటి**
- **సర్పంచ్, ఉప సర్పంచ్‌గా పోతిరెడ్డి ప్రజాసేవకు సలాం**



పోతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

**బూర్గంపాడు, విశాలభారతి:** బూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి సత్యవతి వెంకటేశ్వరరెడ్డి ఇటీవలే మోకాలి శాస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సంగతి అందరికీ విధితమే. భద్రాచలం పర్యటనలో భాగంగా తిరుగు ప్రయాణంలో సమాచారం తెలుసుకున్న మంత్రి,గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్యయోగక్షేమాలను అడిగి తెలుసుకొని కొన్ని నిమిషాలు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడారు. లక్ష్మీపురం అభివృద్ధికి పోతిరెడ్డి దంపతులు సర్పంచ్ గా, మాజీ సర్పంచ్ గా వారు చేసిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి పొంగులేటి రాకతో బుధవారం రాత్రి పోతిరెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,అభిమానులతో ఆ ప్రాంగణం జనసంద్రంగా మారింది. పోతిరెడ్డి దంపతులు ప్రస్తుతం పదవుల్లో లేనప్పటికీ ప్రజాసేవలో వారు పరితపిస్తున్న తీరు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బంగారు భవిష్యత్తు ఉంటుందని మంత్రి ఆ దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఆ భద్రాచల సీతారామచంద్ర స్వామివారి ఆశీస్సులతో త్వరగా సోదరి సత్యవతి కోలుకోవాలని దీవించారు. మంత్రి సీనన్న చూపెట్టిన ప్రేమకు, ఆత్మీయ పలకరింపుకు పోతిరెడ్డి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పాల్గొన్నారు.

## పేరు మార్పు కాదు పేరు చేర్పు మాత్రమే

**జాదవ్ రమేష్ నాయక్**



**మరిపెడ, విశాలభారతి:** లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమం పేరు మార్పు కోసం కాదని, కేవలం పేరు చేర్పు కోసం మాత్రమేనని రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ స్పష్టం చేశారు. ఈ మేరకు మరిపెడలోని లంబాడీల ఐక్య వేదిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మాకుల భావసంగ్ బావా - మ్యారమా భవానీ క్షేత్రానికి సంబంధించిన అంశంపై కొంత కమ్యూనికేషన్ లోపం కారణంగా స్వల్ప ఉద్రిక్తత వాతావరణం ఏర్పడిందని ఆయన తెలిపారు.కొన్ని పుకార్ల కారణంగానే ఈసారి మాకుల జాతర, మజీర్ హాట్ జాతర, మజ్జి దేవేర్ జాతరల సందర్భంగా అపోహలు, ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే వాటిలో ఎలాంటి వాస్తవం లేదని కొట్టి పారేశారు. మాకుల జాతరకు వచ్చే లంబాడీ భక్తులు భావసంగ్ బావా, మ్యారమా భవానీకి మొక్కులు చెల్లించడానికి వస్తారని తెలిపారు.అందువల్ల ఇప్పటికే ఉన్న పేర్లకు ఈ దేవతల పేర్లు అదనంగా చేర్చాలని మాత్రమే లంబాడీల ఐక్య వేదిక కోరుకుంటోందని వివరించారు.ఇది పేరు మార్పు ఉద్యమం కాదని, కేవలం పేరు చేర్పు ఉద్యమమేనని మరోసారి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రవీణ్ నాయక్ బానోతు, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు బాసు నాయక్ గుగులోత్, మండల జనరల్ సెక్రటరీ దేవేందర్ నాయక్, మండల కార్యదర్శి అశోక్ నాయక్, సాంస్కృతిక కార్యదర్శి ప్రభాకర్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ నాయక్, జాయింట్ సెక్రటరీ రాజేష్‌నాయక్ భూక్యా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగపుత్ర సంఘం నాయకుడు పుట్టినరోజు వేడుకలు



**సికింద్రాబాద్, విశాలభారతి :** గంగపుత్ర సంఘం నాయకుడు ముద్రగడ గిరిధర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. నామాల గుండు గంగపుత్ర వెల్ఫేర్ సొసైటీ భవనంలో జరిగిన వేడుకల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ హాజరయ్యారు. గిరిధర్ పుట్టినరోజు కేకులు కట్ చేయించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, గంగపుత్ర సంఘం నాయకులు ఎర్రబోయిన మల్లేష్, పాక గాలేష్, కట్కూరి అశోక్, శ్రీకాంత్, రజినీకాంత్,కీర్తి తులసి రామ్,టుంగు టూరు సాయి, కన్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఆరోగ్య భరోసా



**ఆలేరు,విశాలభారతి:** చేనేత వృత్తిని సాంస్కృతిక వారసత్వంగా కొనసాగిస్తున్న కార్మికులకు ఆరోగ్య భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని జిల్లా డిఎంహెచ్వో మనోహర్ తెలిపారు. గురువారం ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం భవనంలో నిర్వహించిన ఆరోగ్య భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు మరియు ల్యాబ్ పరీక్షలు అందించినట్లు తెలిపారు. ప్రతి కార్మికుడికి హెల్త్ కార్డులు పంపిణీ చేసి, వారి పూర్తి వైద్య వివరాలు అందులో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అవసరమైన ఔషధాలను కూడా అందజేసినట్లు వెల్లడించారు. చేనేత వృత్తి కారణంగా కార్మికులు అనేక శారీరక సమస్యలు ఎదుర్కొంటారని, ఇలాంటి మెడికల్ క్యాంపులు వారికి ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ బాలమణి భాస్కర్, డిఆర్డిఓ నాగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సారాజీపేట మెడికల్ ఆఫీసర్ హైమావతి, కౌన్సిలర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థపై తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు



**మోటకొండూర్,విశాలభారతి:** మోటకొండూరు మండల సర్వసభ్య సమావేశంలో తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) పాల్గొని అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో శాఖల అధికారులు అసంపూర్ణ సమాచారం అందించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలపై సర్పంచులకు పూర్తి అవగాహన ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. మోటకొండూరు మండలంలో మాకు ఇండ్లు అవసరం లేదు అని తెలిపిన 22 మందికే ఇండ్లు మంజూరు కావడం ఎలా జరిగిందని ప్రశ్నించారు. పెన్షన్ల విషయంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించాలని పలువురు సర్పంచులు కోరగా, ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేస్తే అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు ఇస్తానని ప్రకటించారు. ప్రతి గ్రామానికి కొంతమేర నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధమని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది సుమారు రూ.90 వేల కోట్ల మేర విద్యపై వ్యాపారం జరుగుతోందని, అందులో సుమారు 70 శాతం వరకు విద్యాసంస్థలు రాజకీయ నాయకుల ఆధీనంలోనే ఉన్నాయని విమర్శించారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



**యాదాద్రి భువనగిరి,విశాలభారతి:** పార్లమెంట్ వేదికగా రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ పనితీరు కనబర్చిన క్షేత్ర సహాయకులకు సన్మానం



**యాదాద్రి భువనగిరి, విశాల భారతి:** డీఆర్‌డీఏ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో విశేష ప్రతిభ కనబర్చిన క్షేత్ర సహాయకులను గురువారం అధికారులు ఘనంగా సన్మానించారు. పనివారి సమీకరణ, ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబర్చిన వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి రూ.1000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో గ్రామీణ అభివృద్ధికి క్షేత్ర సహాయకులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. డిఆర్డిఓ నాగిరెడ్డి, ఇతర అధికారులు కూడా ఫీల్డ్ అసిస్టెంట్ల కృషిని అభినందించారు. అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి, ఏపీడీ నవీన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

- **జి.మన్మధ కుమార్ సీఐ**




**చౌటుప్పల్, విశాలభారతి ;** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పట్టణంలో గురువారం సోషల్ మీడియా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజున చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ కుమార్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆటో, బస్సు, టాక్సీ, స్కూల్ బస్సు డ్రైవర్లతో ఇన్‌స్పెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు .డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ వంటి ధృవీకరణ పత్రాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ఓవర్‌లోడింగ్, మితిమీరిన వేగం, ప్రమాదకర డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని అవగాహన కల్పించారు.

# బీఆర్ఎస్ నేత కర్నె అరవింద్‌కు ఘన నివాళులు

- కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు





**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** బీఆర్ఎస్ పార్టీ స్పోక్స్‌పర్సన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కర్నె అరవింద్ ఇటీవల మరణించడంతో, ఆయనకు ప్రముఖ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రివర్యులు మరియు ఎమ్మెల్యే హరీష్ రావు, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులు అరవింద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ని కలిసి సంతాపం వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు. అరవింద్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని నేతలు కొనియాడారు. పార్టీకి అంకితభావంతో పనిచేసిన కర్నె అరవింద్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా కాలనీలో సీసీ రోడ్ల పనుల పరిశీలన

- నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కళ్లెం నవజీవన్ రెడ్డి సూచన



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** హయత్‌నగర్ డివిజన్‌లోని బంజారా కాలనీలో కొనసాగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. కాలనీవాసులతో కలిసి పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనులు నాణ్యతతో కొనసాగాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బంజారా కాలనీ అభివృద్ధి తమ ప్రాధాన్యతల్లో ఒకటని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీలో మురికి, దుమ్ము సమస్యలు తగ్గడంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు కూడా నివారించబడతాయని అన్నారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగిస్తామని, డివిజన్‌లో ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాలు నాయక్, పాంతు నాయక్, ఇతర నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డికి అభినందనలు

- చిలుక మధుసూదన్ రెడ్డి



**విశాలభారతి, న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై, గురువారం ఉదయం పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేసిన పెద్దలు వేం నరేందర్ రెడ్డి ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ భేటీలో, నూతన బాధ్యతలు చేపట్టిన నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సేవలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించినట్లు సమాచారం.

# మొల్లమాంబ భవితరాలకు ఆదర్శం

- జక్కిడి ప్రభాకర్ రెడ్డి
- మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ
- మహిళల సాధికారతకు పిలుపు



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్:** మాతృశ్రీ మొల్లమాంబ భవితరాలకు ఆదర్శంగా నిలిచే మహనీయురాలని టి పి సి సి అధికార ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్.బి.నగర్ మహనీయుల కూడలి సమీపంలో కుమ్మర్ల ఆడపడుచుగా ఆరాధింపబడే మాతృశ్రీ మొల్లమాంబ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో ప్రతి ఆడపడుచు మాతృశ్రీ మొల్లమాంబలా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.మహనీయుల విగ్రహ కూడలిలో మొల్లమాంబ విగ్రహం నెలకొల్పిన నిర్వాహకులను జక్కిడి ప్రభాకర్ రెడ్డి అభినందించారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే మహనీయుల స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ బీజేపీ పార్టీ ఇంచార్జ్ సామరంగారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, టీ ఆర్ పీ పార్టీ రాష్ట్ర యువత అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, కుమ్మర కుల సంఘ నాయకులు తిగుళ్ల యాదగిరి, కోర్లపెల్లి స్వామి, నాంపల్లి రామేశ్వర్, వరకాల బాలరాజ్, నాంపల్లి కృష్ణ, శంకరయ్య, మల్లేష్, తిగుళ్ల ఉపేందర్, చంద్రశేఖర్, మల్లరేపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసన్ కార్మికుల రెగ్యులరైజేషన్ కోసం నిరసనకు బీజేపీ మద్దతు



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శివరాంపల్లిలో విద్యుత్ శాఖ ఆర్టిసన్ కార్మికులు నిర్వహిస్తున్న నిరసనకు భారతీయ జనతా పార్టీ మద్దతు తెలిపింది. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా కార్మికులు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిసన్ కార్మికులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినప్పటికీ ఇప్పటివరకు వారికి న్యాయం జరగలేదని విమర్శించారు. మునుపటి ప్రభుత్వం హామీలు ఇచ్చి అమలు చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తోందని ఆయన ఆరోపించారు. ఆర్టిసన్ కార్మికులు కేవలం తగిన గుర్తింపు, ఇతర ఉద్యోగులతో సమానంగా ప్రయోజనాలు మాత్రమే కోరుతున్నారని తెలిపారు. ఎండ, వానలతో సంబంధం లేకుండా ఫీల్డ్ స్థాయిలో పని చేసే ఈ కార్మికులకు సరైన భద్రతా మరియు సేవా ప్రయోజనాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టిసన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, లేనిపక్షంలో బీజేపీ పార్టీ వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రతినిధులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# రూ.45 లక్షల విదేశీ కరెన్సీ స్వాధీనం



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు అక్రమ కరెన్సీ రవాణాను అడ్డుకున్నారు. హాంకాంగ్‌కు వెళ్లేందుకు సిద్ధమైన ఓ ప్రయాణికుడిని తనిఖీ చేయగా, అతడి వద్ద అనుమతులు లేని విదేశీ కరెన్సీ బయటపడింది. ప్రయాణికుడి ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో అధికారులు అతని లగేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో సుమారు రూ.45 లక్షల విలువైన విదేశీ కరెన్సీని గుర్తించారు. ఈ నగదును బ్యాగుల్లో చాకచక్యంగా దాచినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన నగదును స్వాధీనం చేసుకుని, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. అంత భారీ మొత్తంలో కరెన్సీ ఎక్కడి నుంచి వచ్చింది? దీని వెనుక హవాలా ముఠా ప్రమేయం ఉందా? అనే కోణంలో కస్టమ్స్ అధికారులు ప్రయాణికుడిని విచారిస్తున్నారు.

# ఉస్మానియాలో ర్యాగింగ్.. మెడికో సూసైడ్

- ఉస్మానియా పీజీ విద్యార్థి సురేశ్ హాస్టల్‌లో ఆత్మహత్య
- మత్తు ఇంజక్షన్ అధిక మోతాదులో తీసుకోవడం వల్ల మృతి
- సీనియర్ల ర్యాగింగ్, వేధింపులే కారణమని కుటుంబ సభ్యుల ఆవేదన
- బాధ్యులను శిక్షించాలని బంధువులు ఆసుపత్రి వద్ద నిరసన
- ఫోన్ రికార్డుల ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు
- మూడు నెలల క్రితమే పీజీలో చేరిన యువ వైద్యుడు






**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలోని ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రాంగణం ఒక మేధావి అకాల మరణంతో ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయింది. సమాజానికి సేవ చేయాలనే గొప్ప ఆశయంతో వైద్య వృత్తిలోకి అడుగుపెట్టిన ఒక యువ కెరటం అర్ధాంతరంగా తనువు చాలించడం అందరినీ కలిచివేస్తోంది. ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న సురేష్ అనే విద్యార్థి ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోవడం వెనుక ఉన్న కారణాలు ఇప్పుడు వైద్య రంగంలో పెను సంచలనంగా మారాయి. చదువులో ఎంతో ప్రతిభ కనబరిచి పీజీ సీటు సాధించిన అబ్బాయి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం గర్భశోకంలో మునిగిపోయింది. మహబూబ్ నగర్ జిల్లా నుంచి వచ్చిన సురేష్ ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. కేవలం మూడు నెలల క్రితమే ఉస్మానియా మెడికల్ కాలేజీలో జనరల్ సర్జరీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థిగా చేరాడు. కొత్త జీవితం మొదలైందని సంతోషించే లోపే ఇలాంటి విషాదం జరగడం ఎవరూ ఊహించలేదు. బుధవారం రాత్రి తన గదిలోకి వెళ్ళిన సురేష్ మరుసటి రోజు ఉదయం ఎంతకీ బయటకు రాకపోవడంతో తోటి విద్యార్థుల్లో అనుమానం మొదలైంది. తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లిన స్నేహితులకు అక్కడ కనిపించిన దృశ్యం చూసి గుండె పగిలిపోయింది.

అపస్మారక స్థితిలో ఉన్న సురేష్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వైద్యులు పరీక్షించి అతను అప్పటికే మరణించినట్లు ప్రకటించారు. తన వృత్తిలో భాగంగా అందుబాటులో ఉండే మత్తు ఇంజక్షన్లు ఓవర్ డోస్ తీసుకోవడం వల్ల ఈ ఘోరం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు. దాంతోపాటు అధిక మొత్తంలో నిద్రమాత్రలు కూడా తీసుకున్నట్లు ఆనవాళ్లు లభించాయి. ఒక డాక్టరుగా ఏ మందు ఎంత మోతాదులో తీసుకుంటే ప్రాణాలు పోతాయో తెలిసిన వ్యక్తి కావడంతో ఇది ముందస్తు ప్రణాళికతో చేసుకున్న ఆత్మహత్యగా భావిస్తున్నారు. ఈ ఘటన వెనుక సీనియర్ల వేధింపులు ఉన్నాయంటూ సురేష్ కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణలు ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతున్నాయి. చదువు పేరిట సీనియర్లు చేసే వికృత చేష్టలు సురేష్ మనస్తత్వాన్ని దెబ్బతీశాయని వారు వాపోతున్నారు. ర్యాగింగ్ పేరుతో అతన్ని మానసికంగా హింసించడం వల్లే తమ బిడ్డ మనస్తాపానికి గురయ్యాడని తండ్రి కన్నీరుమున్నీరవుతున్నాడు. కాలేజీ యాజమాన్యం ఇలాంటి విషయాలను పట్టించుకోకపోవడం వల్లే విద్యార్థులు బలైపోతున్నారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సురేష్ మృతదేహం వద్ద బంధువులు చేసిన ఆందోళనతో ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బాధ్యులైన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ వారు భీష్మించుకుని కూర్చున్నారు. తమకు న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని తరలించేది లేదని తేల్చి చెప్పారు. చదువుకోవడానికి పంపితే శవమై వస్తాడని ఊహించలేదని తల్లి ఆక్రందన అక్కడున్న వారందరినీ కన్నీళ్లు పెట్టించింది. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని విద్యార్థి సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో పోలీసులు రంగంలోకి దిగారు. బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తూనే నిష్పక్షపాతంగా విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. సురేష్ గదిలో దొరికిన ఆధారాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాక మరణానికి గల అసలు కారణాలు బయటపడతాయని అధికారులు చెబుతున్నారు. ర్యాగింగ్ కోణంలో కూడా లోతుగా దర్యాప్తు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో గంటల తరబడి సాగిన ఆందోళన విరమించారు. ఈ ఘటనతో మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ భూతం ఇంకా సజీవంగానే ఉందనే చర్చ మొదలైంది. ప్రభుత్వాలు ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా ఉన్నత చదువుల్లో వేధింపులు ఆగడం లేదనేది సురేష్ మరణం రుజువు చేస్తోంది. తోటి విద్యార్థులకు ఆపన్నహస్తం అందించాల్సిన వారే ఇలా ప్రాణాలు తీసే స్థాయికి దిగజారడం బాధాకరం. చదువు మీద ఒత్తిడికి తోడు ఇలాంటి వేధింపులు తోడైతే విద్యార్థులు తట్టుకోలేకపోతున్నారు. సురేష్ ఆత్మహత్య కేసులో సీనియర్ల పాత్ర ఎంతవరకు ఉందనేది ఇప్పుడు పోలీసుల విచారణలో కీలకంగా మారింది. వైద్య విద్యార్థులకు పని ఒత్తిడి ఎక్కువగా ఉండటం సాధారణమే అయినా ప్రాణాలు తీసుకునేంతటి విపత్కర పరిస్థితులు ఎందుకు వస్తున్నాయనేది ఆలోచించాల్సిన విషయం. సీనియర్ల ఆధిపత్య పోరు జూనియర్ల పాలిట శాపంగా మారుతోంది. ఉస్మానియా వంటి పెద్ద సంస్థలో ఇలాంటి ఘటన జరగడం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. ఒక డాక్టరును తయారు చేయడానికి సమాజానికి పడే కష్టం ఆ యువకుడి ఆశయాలతో పాటే బూడిదలో కలిసిపోయింది. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని సురేష్ స్నేహితులు కోరుతున్నారు. ప్రస్తుతం పోలీసులు సురేష్ సెల్ ఫోన్ డేటాను విశ్లేషిస్తున్నారు. మరణానికి ముందు అతను ఎవరితో మాట్లాడాడు ఎలాంటి మెసేజ్‌లు పంపాడు అనే విషయాలు కేసును ఒక కొలిక్కి తెచ్చే అవకాశం ఉంది. హాస్టల్‌లో ఉన్న సీసీటీవీ ఫుటేజీని కూడా పరిశీలిస్తున్నారు. ఆ రాత్రి సురేష్ గదికి ఎవరైనా వెళ్లారా లేదా అతను ఎవరి గదికైనా వెళ్లాడా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కాలేజీలోని యాంటీ ర్యాగింగ్ కమిటీ పనితీరుపై కూడా విచారణ జరిగే అవకాశం కనిపిస్తోంది. కుటుంబ సభ్యుల రోదనలు చూస్తుంటే ఆ లోటు ఎవరూ పూడ్చలేనిదని అర్థమవుతోంది. పేదరికాన్ని జయించి డాక్టర్ కావాలని కలలుగన్న ఆ యువకుడి ప్రయాణం ఇంత త్వరగా ముగిసిపోవడం తీరని లోటు. సమాజంలో డాక్టర్లకు ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటమే సురేష్‌కు ఇచ్చే నిజమైన నివాళి. పోలీసులు పారదర్శకంగా విచారణ జరిపి దోషులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఈ విషాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చదువుకోవాల్సిన వయసులో చావును హత్తుకోవడం కన్నవారికి తీరని వేదన మిగిల్చింది. ప్రతిభ గల విద్యార్థులు ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడం దేశానికే నష్టం. ర్యాగింగ్ పట్ల సున్నా సహనం పాటించాలని విద్యార్థి సంఘాలు గళమెత్తుతున్నాయి. సురేష్ కేసులో అసలు నిజాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని అందరూ ఆశిస్తున్నారు. ఒక గొప్ప వైద్యుడిని కోల్పోయినందుకు వైద్య లోకం విచారం వ్యక్తం చేస్తోంది.

# అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోండి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



గండిపేట మండలం కిస్మత్‌పూర్‌లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహణలో జరుగుతున్న అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని కోరింది. గురువారం TSSO రాష్ట్ర ప్రతినిధి మానాజిపేట రమేష్‌గౌడ్ నేతృత్వంలోని బృందం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ లింగయ్యను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌కు 8వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ 10వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారని, CBSE పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఇప్పటికే విద్యాశాఖ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీనిపై సెక్రటరీ స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అడిషనల్ డైరెక్టర్ లింగయ్య మాట్లాడుతూ, సెక్రటరీ నుంచి ఇప్పటికే ఆదేశాలు అందాయని, సమగ్ర విచారణ జరిపి నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, గండిపేట ఎంఈఓ ఫిబ్రవరి 26న ఫైనల్ షోకాజ్ నోటీసు జారీ చేసినప్పటికీ, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై రమేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, విద్యాశాఖ వ్యవస్థ వైఫల్యమని విమర్శించారు. నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలపై గుర్తింపు రద్దు చేసి భవనాన్ని సీజ్ చేయాలని, లేదంటే డైరెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని TSSO హెచ్చరించింది.

# విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘానికి త్వరలో ఎన్నికలు



**ముషీరాబాద్, విశాలభారతి:**

విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘానికి త్వరలో ఎన్నికలు జరుగుతాయని సంఘం వ్యవస్థాపకులు కుందారం గణేష్ చారి తెలిపారు. సికింద్రాబాద్ లోని విశ్వకర్మ భవన్ లో వేదాస్ అసోసియేషన్, విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఐక్య సంఘం రాష్ట్ర ప్రతినిధులు వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాల కాల పరిమితి పూర్తయినందున రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కమిటీని ఎన్నికల ద్వారా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకున్నారు. ఐక్య సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి అప్రజాస్వామికంగా ఎంపిక చేసుకున్న కార్యవర్గ సభ్యుల కమిటీ చెల్లదని తీర్మానం చేసుకున్నారు. త్వరలోనే ఐక్య సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ప్రతినిధులతో చర్చించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహించుకునేందుకు తేదీలను నిర్ణయం చేయాలని తీర్మానం చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ ఒక లక్ష 15 వేల ఓట్లతో ఏర్పడిన ఐక్య సంఘం అన్ని సంఘాలని ఒకే తాటిపైకి తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి ఎలక్షన్‌కు వెళ్లాలని సూచించారు. సంఘంలో యువతకు కూడా అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుపుకొని అధ్యక్షున్ని ఎన్నుకునేందుకు వేదాస్ ముందుకు రావాలని సూచించారు. వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగాజి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ జాతికి సేవ చేయడానికి నూతన నాయకత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాలే జగన్నాథం మాట్లాడుతూ ఎర్రోజు బిక్షపతి ఐక్య సంఘాన్ని వసూళ్ల సంఘం గా మార్చి సంఘం పదవులను డబ్బులకు అమ్ముకున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తిని సంఘం నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి నాగచారి మాట్లాడుతూ ఐక్య సంఘానికి త్వరలోనే అందరి సహకారంతో వేదాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించుకొని నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. సాయిలు చారి, జైన్ కుమార్, ముతోజు మధు చారి, అనంతోజు బ్రహ్మచారి, వల్లబోజు నరసింహాచారి, తూముల నాగ చారి అక్కినపల్లి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ వేదాస్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన సంఘం బైలా ప్రకారం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలకు వెళ్లాలని కోరారు. ఎవరైనా సరే పోటీ చేసి గెలిచి విశ్వకర్మ జాతికి ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రభుత్వ పథకాలను అందే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ ను జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలని ముక్తకంఠంతో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి పది జిల్లాల అధ్యక్షులు బ్రహ్మం, అశోక్ చారి, కమ్మరి మహేష్, శ్రీపాద నరేష్, బాలకృష్ణ, రాచపల్లి శ్రీధర్, మునిగంటి బ్రహ్మచారి, తాటికొండ శ్రీనివాస్, కృష్ణ చారి, బిక్షపతి, కృపాకర్ చారి, సాంబ చారి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పాత్ర కీలకం



**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క గణేష్ ముదిరాజ్**

**ముషీరాబాద్, విశాలభారతి:** మహిళలను నిర్ణయాధికార కేంద్రాల్లో ఉంచడం ద్వారా దేశానికి సరికొత్త దిశ దృక్పథం లభిస్తాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క గణేష్ ముదిరాజ్ అన్నారు. కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మహిళల సాధికారతనే వికసిత్ భారత్ లక్ష్యానికి బలమైన పునాది అని స్పష్టం చేశారు. భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచేవిధంగా పార్లమెంటు ముందున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఒక సువర్ణ అవకాశం అని అభివర్ణించారు. గత మూడు దశాబ్దాలుగా ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్న ఈ చారిత్రక నిర్ణయం ఇప్పుడు కార్యరూపం దాల్చడం సంతోషకరమన్నారు. మహిళల ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా బిల్లును వ్యతిరేకించే వారిని సమాజం క్షమించదని హెచ్చరించారు. సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ సిద్ధాంతంతో బిజెపి ప్రభుత్వం ప్రతి వర్గానికి న్యాయం చేస్తుందని తెలిపారు. దేశ అభివృద్ధిలో సగం జనాభాగా ఉన్న మహిళలకు చట్టసభల్లో సమాన అధికార కల్పించడం ఒక సామాజిక విప్లవమని గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో గణేష్ ముదిరాజ్ పేర్కొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్, విశాలభారతి:** బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, విబ్సన్ ఫార్మాటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుంకు రామచందర్ జన్మదిన వేడుకలు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ మూడు గుడులు వద్ద, బౌద్ధ నగర్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ నియోజకవర్గం శాసన సభ్యులు తిగుళ్ల పద్మారావు గౌడ్ పాల్గొని సుంకు రామచందర్ చేత కేకు కట్ చేయించారు. శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు అభిమానులు సుంకు రామచందర్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సుంకు రామచందర్ లాంటి యువ నాయకులు రాజకీయాల్లోకి రావాలన్నారు. రామచందర్ పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ముందు ముందు రాజకీయాల్లో రాణించి పలు పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, నాయకులు సంజీవ్ ముదిరాజ్, బెజ్జంకి రాజేష్, ప్రశాంత్, జహంగీర్, ఖదిర్, ఖాయ్యూమ్, ధరమ్ చౌదరి, రాజు, శైలేందర్, గంగాపురం ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం



**శేరిలింగంపల్లి, విశాల భారతి:** ఏప్రిల్ 23వ తేదీన తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్వజీవులకు ప్రాణాధారమైన గంగ(నీరు) ను ఒంటికాలు పై కఠోరమైన తపస్సు తో దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడు అని అన్నారు. ఆ మహనీయుని జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. హైద్రాబాద్ రవీంద్రభారతి లో ఈ నెల 23 వ తేదీన నిర్వహించే జయంతి ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోదల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోదల రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర, అంజయ్య నగర్ సంఘం ఉపాధ్యక్షులు దిండి తిరుపతయ్య సగర, హఫీజ్పేట్ సంఘం గౌరవాధ్యక్షులు సాయిబాబా సగర, సంఘం నాయకులు విద్యాసాగర్, కిషోర్ సగర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం అమలు అట్టర్‌ఫ్లాప్

**మొదటిపేజీ తరువాయి**

రంగులద్ది ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అమలు తీరు అస్తవ్యస్తంగానే కనిపిస్తోంది. చట్టం రూపకల్పనలో చూపించిన ఉత్సాహం, దానిని సామాన్యుడి దరికి చేర్చడంలో అధికార యంత్రాంగం ప్రదర్శించడం లేదు. ఫలితంగా కలెక్టరేట్ల చుట్టూ కాళ్లరిగేలా తిరగడం సామాన్య రైతులకు తప్పనిసరి అవుతోంది. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ దందాలు, రికార్డుల తారుమారు వ్యవహారాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. యజమానులకు తెలియకుండానే వేల ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఈ అక్రమాలకు చరమగీతం పాడతామని, పారదర్శకమైన వ్యవస్థను తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం భూ భారతికి శ్రీకారం చుట్టింది. పోర్టల్ నిర్వహణను ప్రైవేటు సంస్థల నుంచి తప్పించి ఎన్ఐసీకి అప్పగించడం వంటి సానుకూల నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, పాలనాపరమైన లోపాలు మాత్రం అన్నదాతలను వెంటాడుతూనే ఉన్నాయి. కేవలం పేరు మార్చడమే తప్ప, లోపల ఉన్న సాంకేతిక చిక్కులను పూర్తిగా సరిదిద్దలేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత వ్యవస్థలో ప్రధాన లోపం అధికారాల వికేంద్రీకరణ లేకపోవడమే. రైతు తన సమస్యను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పరిష్కరించుకునే వీలు లేకుండా పోయింది. భూ భారతి చట్టం ప్రకారం కింది స్థాయి అధికారులకు తగిన అధికారాలు దక్కలేదు. దీంతో ప్రతి చిన్న దరఖాస్తు కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుతోంది. జిల్లా కలెక్టర్లు అనేక పరిపాలనా బాధ్యతల్లో మునిగిపోవడం వల్ల భూ సమస్యల పరిష్కారం నత్తనడకన సాగుతోంది. వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో రైతులు తమ హక్కుల కోసం నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఇది ఒక రకంగా పాత ధరణి వ్యవస్థలోని లోపాలను తలపిస్తోందని బాధితులు వాపోతున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రైతులకు ఒక భరోసా ఇచ్చారు. తమ సమస్యలను తెల్లకాగితంపై రాసి ఇస్తే చాలు, అధికారులు వాటిని స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. అయితే ఈ ఆదేశాలు కేవలం సచివాలయానికే పరిమితమయ్యాయి తప్ప గ్రామాల్లో అమలు కావడం లేదు. రైతులు తమ ఫిర్యాదులతో రెవెన్యూ కార్యాలయాలకు వెళ్తే, అధికారులు వారిని మీ సేవా కేంద్రాలకు పంపిస్తున్నారు. అక్కడ భారీగా రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి మాట మీద నమ్మకంతో వచ్చిన పేద రైతులు, అధికారుల నిరాదరణ చూసి విస్తుపోతున్నారు. ప్రభుత్వ పెద్దల మాటలకు, క్షేత్రస్థాయి అధికారుల చేతలకు పొంతన లేదనేది ఇక్కడ స్పష్టమవుతోంది. గతంలో ప్రారంభించిన భూ భారతి పట్ల మొదటి మూడు నెలలు అధికారులు ఎంతో చురుగ్గా వ్యవహరించారు. మండల స్థాయిల్లో సదస్సులు నిర్వహించి, బాధితుల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. దీనివల్ల తమ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని సామాన్యులు ఆశపడ్డారు. కానీ ఆ ఉత్సాహం నీటి బుడగలాగే కరిగిపోయింది. ఆ తర్వాత రెవెన్యూ అధికారులు ఈ విధానాన్ని పక్కన పెట్టేశారు. ఇప్పుడు గ్రామాల్లో సదస్సులు లేవు, రైతుల నుంచి వినతులు స్వీకరించే నాథుడు లేడు. రెవెన్యూ శాఖ బాధ్యతారాహిత్యం వల్ల లక్షలాది మంది రైతుల సమస్యలు మళ్లీ మొదటికి వచ్చాయి. సాదాబైనామా వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న కొన్ని సానుకూల నిర్ణయాలు కూడా ఈ పాలనాపరమైన జాప్యం వల్ల మరుగున పడిపోతున్నాయి. భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా, వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు ఈ ట్రిబ్యునళ్లు కీలకం. కానీ చట్టం వచ్చి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం వీటిని పట్టించుకోవడం లేదు. అప్పీల్ చేసుకునే వ్యవస్థ లేకపోవడంతో కలెక్టర్ల నిర్ణయమే ఫైనల్ అవుతోంది. ఒకవేళ అక్కడ న్యాయం జరగకపోతే రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వం కేవలం చట్టం యొక్క గొప్పతనాన్ని కాగితాల మీద వివరిస్తోంది తప్ప, దానిలోని కీలక విభాగాలను అమల్లోకి తీసుకురావడంలో తాత్సారం చేస్తోంది. దీనివల్ల వివాదాస్పద భూముల సమస్య ఎప్పటికీ తెగని సమస్యగానే మిగిలిపోతోంది.

వ్యవసాయ భూములతో పాటు గ్రామ కంఠం, వ్యవసాయేతర భూములకు కూడా ఆర్ఓఆర్ అమలు చేస్తామన్న వాగ్దానం ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలకు సంబంధించి సరైన రికార్డులు లేక క్రయవిక్రయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. పాత పద్ధతిలో పహాణీల నిర్వహణ, గ్రామ స్థాయిలో భూముల లెక్కల పర్యవేక్షణ వంటి అంశాలను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు. డిజిటల్ రికార్డులతో పాటు భౌతిక రికార్డులను కూడా పక్కాగా ఉంచితేనే భూ దందాలకు అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మేధావులు, నిపుణులు, రైతుల సూచనలతో రూపొందించిన ఈ చట్టం రూపంలో చాలా బలంగా ఉంది. అయితే ఎంతటి గొప్ప చట్టమైనా అమలు చేసే చేతుల్లోనే దాని విజయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం రెవెన్యూ విభాగంలో సమన్వయ లోపం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. సీసీఎల్ఏ నుంచి కింది స్థాయి విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ వరకు బాధ్యతలను స్పష్టంగా విభజించాల్సిన అవసరం ఉంది. అధికారాల వికేంద్రీకరణ జరిగితే తప్ప సామాన్య రైతులకు మేలు జరగదు. ప్రతి పనికీ కలెక్టరేట్‌కు పరుగెత్తే దుస్థితి తప్పినప్పుడే భూ భారతికి నిజమైన అర్థం లభిస్తుంది. లేదంటే ఇది కూడా పాత మద్యం కొత్త సీసాలో అన్న చందంగానే మిగిలిపోతుంది. పేద రైతులకు భూ సమస్యలపై ఉచిత న్యాయ సాయం అందించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. భూ చట్టాల మీద అవగాహన లేని రైతులు మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా ఉండాలంటే ప్రభుత్వమే చొరవ తీసుకోవాలి. గ్రామాల్లో తరచూ రెవెన్యూ సదస్సులు నిర్వహించి, పాత దరఖాస్తుల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. కేవలం సాంకేతికత మీద ఆధారపడకుండా, మానవీయ కోణంలో సమస్యలను పరిశీలిస్తేనే రైతులకు భరోసా కలుగుతుంది. క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను సవరించి, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాల్సిన బాధ్యత ఇప్పుడు రేవంత్ ప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న భూ భారతి చట్టం విజయవంతం కావాలంటే, అది అధికారుల ఫైళ్ల నుంచి బయటకు వచ్చి రైతుల గడపకు చేరాలి. ఆన్‌లైన్ దరఖాస్తుల పేరుతో కాలయాపన చేయకుండా, ఫిర్యాదు అందిన వెంటనే స్పందించే యంత్రాంగాన్ని నిర్మించాలి. రెవెన్యూ శాఖలో జవాబుదారీతనాన్ని పెంచి, అవినీతికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలి. అప్పుడే తెలంగాణలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని కేవలం మాటల్లో కాకుండా అమలులో చూపిస్తేనే, అన్నదాతలు పడుతున్న బాలారిష్టాల నుంచి ఈ చట్టం బయటపడగలదు. లేదంటే ధరణి చేదు జ్ఞాపకాల నుంచి ప్రజలు కోలుకోవడం కష్టతరమవుతుంది.

## విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు

- **హైదర్‌షాకోట్‌లో అదనపు క్లాస్‌రూమ్స్ ప్రారంభం**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** హైదర్‌షాకోట్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంతోషి రాజి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ఎంతో ముఖ్యమని, ఇలాంటి సదుపాయాలు విద్యాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల పెంపు ద్వారా విద్యార్థులు మరింత ఆసక్తితో చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మరియు రౌండ్ టేబుల్ సంస్థల సహకారంతో ఈ అదనపు తరగతి గదులు నిర్మించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ సంస్థల ప్రతినిధులకు మాజీ కార్పొరేటర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ నర్సింహ నాయక్, స్థానిక నాయకులు రాజి రెడ్డి, భూపతి రెడ్డి, రెడ్డయ్య, శ్రీశైలం రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో జరిగింది.

## బండారు మహేష్ నీ పరమర్శించిన కాంగ్రెస్ నాయకులు



**అశ్వారావుపేట, విశాలభారతి :** అశ్వారావుపేట మండలం మావిల్లవారి గూడెం పంచాయతీ సర్పంచ్ వాగ్గేల లక్ష్మనరావు , మండల కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు ఉప్పల రాజశేఖర్, అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బండారు మహేష్ ని పరామర్శించారు. గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బండారు మహేష్ ని వారు మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు సూచించిన జాగ్రత్తలను కచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే బండారు మహేష్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యం కోసం దేవుడిని ప్రార్థించారు.

## అశ్వారావుపేటలో ఘోర రోడ్డు ప్రమాదం

- **ఇద్దరు మృతి, ముగ్గురికి గాయాలు**
- **గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం పలు ప్రాంతాలకు తరలింపు**



**అశ్వారావుపేట, విశాలభారతి:** అశ్వారావుపేటలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. డ్రైవర్ నిర్లక్ష్యం ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు నిర్ధారించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్లనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని ఉట్లపల్లి గ్రామానికి చెందిన కొవ్వసి నాగరాజు (26), మోడల్ కాలనీకి చెందిన సీనియర్ ఉద్యోగి చిట్టూరి చుక్కయ్య (52)గా గుర్తించారు.ప్రమాదంలో మడకం సంతోష్, గెద్దల దగ్గర వెంకట్రావు గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన కొడారి



**అశ్వాపురం, విశాలభారతి :** పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును వెంకటేశ్వర్లను గురువారం నిన్న ఆయన నివాసంలో నవ తెలంగాణ రిపోర్టర్ కొడారి వెంకటేశ్వర్లు అంబేద్కర్ నగర్ మహిళా నాయకురాలు నందిపాటి విజయశ్రీ, పూస రమేష్, కంచర్ల రవిబాబు, గద్దల రాము మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత ఆయనకు శాలువా కప్పి పూల బొకేను అందజేసి సన్మానించారు. అనంతరం అంబేద్కర్ నగర్ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయనకు వివరించారు. అదేవిధంగా 30 ఏళ్లుగా ఏర్పడిన గ్రామానికి సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరలో రోడ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## సీసీ రోడ్డు పోశారు.. క్యూరింగ్ మరిచారు



**అశ్వాపురం, విశాలభారతి:** రాజుల సొమ్ము రాళ్లపాలన్నట్లుగా వ్యవహరిస్తున్నారు పంచాయతీరాజ్ శాఖ అధికారులు. మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఓ సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. అయితే అధికారుల వైఫల్యం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సీసీ రోడ్డు పోసిన రెండో రోజు నుండే కనీసం సుక్క నీరు కూడా పోయకపోవడం గమనార్హం. లక్షలాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లను ప్రభుత్వం నిర్మాణం చేపడుతుంటే అవి ఎక్కువ కాలం మన్నికగా ఉండేందుకు క్యూరింగ్ చేయించడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమవుతున్నారు. వెరసి ఈ సిసి రోడ్లు ఎంతకాలం మన్నుతాయో అని ఆ గ్రామానికి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డుపై వరిగడ్డి ఏసిన కాంట్రాక్టర్ దానిపై నీళ్లు పోయాలన్న తీరును మరవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా పనులు చేపట్టి దీర్ఘకాలం మన్నాల్సిన రోడ్లను అనతి కాలంలోనే బీటలు వారి పాడయ్యేందుకు అవకాశం ఇస్తున్న నిర్లక్ష్యపు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. అంతేకాకుండా మండలంలో నిర్మాణం చేపడుతున్న సీసీ రోడ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి అవసరమైన పనులను చేయించాల్సిన ఏఈ నిర్లక్ష్యంపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## తహసిల్దారును సన్మానించిన సర్పంచులు



**అశ్వాపురం, విశాలభారతి :** అశ్వాపురం లో నూతనంగా వచ్చిన తహసిల్దార్ సూర్య ప్రకాశను అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్, గొల్లగూడెం సర్పంచ్ కొండ్రు సోమయ్య కార్యాలయంలో వేరువేరుగా సన్మానించారు. తొలుత యనకు వారు శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కరించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మానం చేసిన వారిలో అశ్వాపురం, గొల్లగూడెం ఉపసర్పంచ్లు తుళ్లూరి ప్రకాష్ రావు, బొల్లినేని గణేష్ ఉన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన

**విశాలభారతి:** చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , తన చైతన్య సురక్ష - మహిళల భద్రత క్లబ్ మరియు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసిసి) సంయుక్తంగా షీల్డ్ '26 సామరస్యం, సమగ్రత, సాధికారత, చట్టపరమైన అవగాహన అండ్ గౌరవాన్ని బలోపేతం చేయడం పేరుతో పోష్ చట్టం మరియు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు అధ్యాపకులకు కార్యాలయ భద్రత, చట్టపరమైన హక్కులు, మరియు గౌరవప్రదమైన, సమగ్ర వాతావరణం అవసరంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐడి మహిళల భద్రత విభాగానికి చెందిన డి ఎస్ పి శ్రీమతి సీతా రెడ్డి హాజరై, మహిళల భద్రత ప్రాముఖ్యత, అవగాహన మరియు వేధింపుల నివారణ చర్యలపై శక్తివంతమైన ప్రసంగం చేశారు. ఆమె చట్టపరమైన రక్షణలపై ప్రాయోగిక సమాచారం పంచుతూ, భద్రత మరియు న్యాయం సాధనలో చట్ట అమలు సంస్థల పాత్రను వివరించారు. పోష్ చట్ట నిపుణురాలు శ్రీమతి శుచి బజాజ్, లైంగిక వేధింపుల నివారణ చట్టంపై విశదీకరణాత్మకంగా మాట్లాడారు. ఆమె చట్టంలోని నిబంధనలు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు, మరియు సంస్థల బాధ్యతలను వివరించి, పాల్గొనేవారిలో చట్టపరమైన అవగాహనను పెంచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఇంటరాక్టివ్ సెషన్లో చురుకుగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అవగాహన పెంపొందించడంలో, చట్టపరమైన జ్ఞానాన్ని బలపరచడంలో, మరియు భద్రమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని ఏర్పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ ప్రొఫ్. సి.వి. నరసింహులు మార్గదర్శకత్వంలో, అలాగే వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్స్) మరియు ఐసిసి చైర్పర్సన్ ప్రొఫ్. కె. కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొఫ్. పి.వి.ఆర్. రవీంద్ర రెడ్డి , స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ డా. బి. లింగ రెడ్డి సహకారం అందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పాల్గొనేవారి నుండి సానుకూల స్పందన లభించింది. ఈ సందర్భంగా సీబీఐటీ యాజమాన్యం నిర్వాహక బృందాన్ని అభినందిస్తూ, భద్రత, అవగాహన మరియు గౌరవాన్ని ప్రోత్సహించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద 'భోజన విరామ నిరసన'

**విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల చిరకాల ఆకాంక్షలు మరియు న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సమరశంఖం పూరించింది. ఇందులో భాగంగా రేపు, ఏప్రిల్ 17న హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ స్థాయిలో 'భోజన విరామ నిరసన' చేపట్టాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించేందుకు నాంపల్లిలోని గృహకల్ప సముదాయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వివిధ సంఘాల నేతలు పాల్గొని, తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పేలా నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహించే ఈ ఆందోళనలో గెజిటెడ్ అధికారులు మొదలుకుని క్లాస్IV ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని TGEJAC జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ మరియు కన్వీనర్ కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నిరసన వెనుక ప్రధానంగా నాలుగు కీలక డిమాండ్లు ఉన్నాయి. జూన్ 2, 2026లోపు నూతన పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బకాయి బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఉద్యోగ సంఘాలు పట్టుబడుతున్నాయి. వీటితో పాటు ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డుల మంజూరు మరియు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పాత పెన్షన్ విధానాన్ని (OPS) పునరుద్ధరించాలనే డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. నాంపల్లిలో జరిగిన సమావేశంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం నేత శ్యామ్ గారు పాల్గొని, ఉద్యోగుల హక్కుల సాధనలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ స్థానిక నాయకులకు దిశానిర్దేశం చేశారు. రేపు జరగబోయే ఈ నిరసన కార్యక్రమం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉధృతంగా సాగనుంది. ఈ సమీకరణకు టీఎన్జీవోస్, పీఆర్టీయూ, టీఎస్‌యూటీఎఫ్, ఎస్టీయూ వంటి ప్రముఖ ఉపాధ్యాయ మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హామీ ఇచ్చారు. క్లాస్IV ఉద్యోగుల సంఘం మరియు సీపీఎస్ ఉద్యోగుల సంఘం నేతలు కూడా తమ కేడర్‌ను పెద్ద ఎత్తున తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రభుత్వం తమ గోడును వినేలా, సమష్టి పోరాటంతో ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిరసన సాగనుంది. విధులకు ఆటంకం కలగకుండా, శాంతియుత మార్గంలో తమ ఆవేదనను పాలకులకు వినిపించేందుకు ఉద్యోగ లోకం సిద్ధమైంది.

## రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి అభినందనలు

**మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గ్యారల శ్రీనివాస్ గౌడ్**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్య సభ సభ్యుడిగా ఎన్నికైన పెద్దలు వేం నరేందర్ రెడ్డి ని జీవన్ సేవ సమితి చైర్మన్, మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ భేటీలో ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కూడా పాల్గొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు కొత్త బాధ్యతల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## దాహం తీరుస్తున్న దాత నీకు హ్యాట్సాఫ్



**అధికారులు చేయలేని పని చేస్తున్న ఓ ఉద్యోగి**

**అశ్వాపురం, విశాలభారతి :**

మణుగూరు బారజల కర్మాగారంలో ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి ఈ ఏడాది వేసవి ప్రారంభం నుండి సుమారు రెండు నెలలకాలంగా వివిధ ప్రాంతాల నుంచి అశ్వాపురం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు జనసంచారం ఎక్కువగా ఉన్న టిడిపి సెంటర్, అపోలో మెడికల్ షాప్, ఎంపీడీవో కార్యాలయం, ఎస్బిఐ బ్యాంక్ వద్ద మినరల్ శీతల తాగునీరు క్యాన్లను పెడుతూ తన ఔదార్యాన్ని చాటుకుంటున్నాడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రతిరోజు 15 నుండి 20 క్యాన్ల వరకు ప్రజలకు అవసరమైన మేరకు అక్కడ క్యాన్లలో నీరు ఖాళీ అయిన వెంటనే మరో క్యాన్ పెట్టేలా ఓ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడితో ఒప్పందం కుదుర్చుకుని అందుకు అయ్యే ఖర్చును ఆ ఉద్యోగే భరిస్తున్నాడు. అలా ప్రతిరోజు ఒక్కొక్క తాగునీటి క్యాన్‌కు రూ.20 చొప్పున చూసుకున్న సుమారు 20 కేళ్లకు రూ. 4 వందలను ప్రతిరోజు, నెలకు సుమారు రూ.12 వేల వరకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఖర్చు చేస్తున్నాడు. ఆయన ఓ బారజల ఉద్యోగి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో గానీ రాజకీయ రంగాలతో పనిచేస్తున్న వారితో కానీ ప్రజల తో సత్సంబంధాలు కొనసాగించి ఏదో ఓ రూపేనా లబ్ధి పొందాల్సిన అవసరం ఆ ఉద్యోగికి లేదు. కర్మాగారం వారు ఏర్పాటు చేసిన బస్సు ఎక్కి హెవీ వాటర్ ప్లాంట్ లో దిగి తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించుకొని మరలా బస్సు ఎక్కి తన నివాస కేంద్రమైన గౌతమి నగర్ కాలనీలో బస్సు దిగి సుఖమయ జీవనాన్నిk గడపవచ్చు. ప్రస్తుత తరుణంలో తాగునీరు కొనుక్కొని తాగాల్సి వస్తున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహం తీర్చేందుకు సంకల్పించి వేలల్లో ఖర్చైనా భరించడం గొప్ప విషయమని పలువురు అంటున్నారు.

**ఆ ఉద్యోగి ఔదార్యానికి హ్యాట్సాఫ్ అంటున్న మండల ప్రజలు :**

రూపాయి రూపాయి పోగు చేసుకుని వందలు, వేలు, లక్షలు గా ధనాన్ని కూడా పెట్టుకుని బ్యాంకుల్లో భద్రపరుచుకుంటూ లక్షాధికారులవ్వాలన్న ఆలోచనలు చేస్తున్న ఇటువంటి తరుణంలో ఓ భార జల ఉద్యోగి ప్రజా దాహం తీర్చేందుకు ఏదో ఓ చలివేంద్రం ఏర్పాటు చేసి అందులో నాలుగు కుండలు పడేసి మామ అనిపించకుండా తను కష్టపడి సంపాదించిన వేతనం నుండి వేలల్లో వెచ్చించి ప్రజా దాహం తీర్చేందుకు పూనుకున్న ఆయన మంచి మనసుకు ప్రజలు హాట్సాఫ్ చెబుతున్నారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, ధనవంతులు, ఇతర వర్గాలవారు, సంబంధిత అధికారులు చేయలేని పనిని చేస్తున్న ఆ అజ్ఞాత ఉద్యోగిని, పలువురు అభినందిస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా అడ్డమైన పనులు చేసి పోగు చేసుకునే మనసుల కన్నా తన కష్టార్జితం నుంచి మండల కేంద్రానికి వస్తున్న ఎంతోమంది దాహం తీరుస్తున్న ఆ ఉద్యోగి చేతులు మిన్న అని పలువురు ప్రశంసిస్తున్నారు. 500 వందలు ఇస్తేనే 5000 వేల విలువైన ప్రచారం చేసుకొనే ఇటువంటి రోజుల్లో ఇంత చేస్తున్న ఆ ఉద్యోగి చేస్తున్న పనిని చెప్పుకునేందుకు కూడా ఇష్టపడకపోవడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక తప్పదు అంటున్నారు మండల ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు వేసవి తాపం నుండి దాహార్తిని తీర్చుకునేందుకు మరిన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సింగరేణి ఉద్యోగులకు మరో బలం

**సత్తుపల్లి, విశాలభారతి:** సింగరేణి ప్రాంతంలో కార్మిక ఉద్యమాలకు మరింత బలం చేకూర్చే దిశగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో సి ఐ టీ యూ నూతన బ్రాంచ్ కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కార్మికుల ఉత్సాహం, ఐక్యతను ప్రతిబింబిస్తూ వేడుకల మధ్య నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగుల హక్కుల సాధనలో సి ఐ టీ యూ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, భద్రత, వేతనాల సమస్యలు, సేవా నిబంధనల పరిరక్షణ వంటి అంశాల్లో ఈ కొత్త కార్యాలయం కేంద్ర బిందువుగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా తుమ్మల రాజారెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో పలువురు నాయకులు ప్రసంగిస్తూ, కార్మికుల ఐక్యతే వారి ప్రధాన శక్తి అని, సంఘం బలోపేతం ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం సింగరేణి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణలో సంఘం మరింత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సూచించారు.సింగరేణి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన కార్యాలయం ద్వారా ఉద్యోగులకు అందుబాటులో సేవలు, సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు గాదే సంపత్, బ్రాంచ్ సెక్రటరీ ముత్యాల కార్తీక్,



కాంట్రాక్ట్ యూనియన్ జనరల్ సెక్రటరీ బలుగూరి మధు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు సుధాకర్, హరీష్, శంకర్, రఘురాం, రావుల రాజబాబు మహిళా సంఘం నాయకులు ఝాన్సీ, రత్న కుమారి ,తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రారంభోత్సవం సింగరేణి కార్మిక ఉద్యమ చరిత్రలో మరో ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఐదు పంచాయతీలు భద్రాచలంలో విలీనం కై తొలిగలం

- ఓయూ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్
- భద్రాద్రి రాముడు భూములు తెలంగాణకి చెందాలి



**భద్రాచలం , విశాలభారతి:**

తెలంగాణ ఉద్యమలో చివరి దశలో భద్రాచలం తెలంగాణకి చెందాలని భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అని దక్షిణ అయోధ్యను తెలంగాణ రాష్ట్రంలో ఉంచేందుకు ఉస్మానియా యూనివర్సిటీ సాక్షిగా ఆర్ట్స్ కాలేజ్ పైకెక్కి ఓయూ విద్యార్థి విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ ప్రాణార్పణ కైనా సిద్ధమని ఉద్యమించడంతో భద్రాద్రి దేవుడు తెలంగాణ రాముడ య్యాడు, విభజన సమయంలో పోలవరం ప్రాజెక్ట్ కొరకు ఖమ్మం జిల్లా 7 మండలాలను ఆంధ్ర ప్రదేశ్కి ఇప్పించే విధంగా విభజన అనంతరం మరలా పార్లమెంట్లో చట్టం చేసి ముంపు మండలాలను ఆంధ్రకు కేటాయించారు. ఈ సమయంలోనే భద్రాచలానికి చెందిన ఐదు పంచాయతీల విషయం సమస్యగా మారింది విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ విభజన సమయంలో భద్రాచలం 27 కిలో మీటర్ల మండల ప్రాంతాన్ని కలిగి ఉంది ఈ సుమారు 25 మండల ప్రాంతాలు గౌరీ దేవి పేట,మొరుమూరు వరకు భద్రాచలం మండల కేంద్రంగా ఉండటంతో విభజన చేసే సమయంలో టెక్నికల్ గా భద్రాచలం మండలం మొత్తం కూడా ఆంధ్రాకి భద్రాచలం పట్టణం మాత్రం తెలంగాణకు అని కేటాయించడం వలన భద్రాచలంలో అంతర్భాగంగా ఉన్నటువంటి ఎటపాక,పిచికలపాడు, కన్నాయిగూడెం రాముడి మాన్యం భూములు ఉన్న పురుషోత్తపట్నం,గ్రామాలు పైన ఉండి చట్టం చేసేవారు క్షేత్రస్థాయిలో చూడకపోవడం వల్ల భద్రాచలం మండలం అంతా ఆంధ్రకు అని చట్టంలో పేర్కొనడంతో భద్రాచలం లో అంతర్భాగంగా ఉన్న ఈ ఐదు పంచాయతీలు కూడా ఆంధ్రా రాష్ట్రం లోకి వెళ్లిపోయాయి. అని గడ్డం శ్రీరాం తెలియజేస్తరు అయితే విద్యార్థి జేఏసీ నాయకుడి కథనం ప్రకారం, భౌగోళికంగా ఈ ప్రాంతాలు తెలంగాణలో అంతర్భాగాలు భద్రాచలం అంతర్భాగంగా ఉన్నవి ఈ విషయం గమనించినటువంటి కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం తో ఈ ఐదు పంచాయతీ ప్రజలు ఆంధ్ర కి వెళ్లాలంటే మొదటిగా భద్రాచలం దాటుతూ వెళ్ళాలి, అలాగే తెలంగాణ భద్రాచలం వారు పర్ణశాల దిక్కుగా తెలంగాణలోకి వెళ్లాలంటే కూడా ఎటపాక కన్నాయి గూడెం దాటే తెలంగాణ లోకి వెళ్లాలి ఈ విధంగా ఈ సమస్య ప్రారంభమై ఇక సుమారుగా ఏడూ ఎనిమిది వేల మంది ఓటర్లు కలిగిన ఈ ఐదు పంచాయతీలు గతంలో భద్రాచలం మండల కేంద్రంగా ఉండి అన్ని రకాలైనటువంటి విద్యా వైద్యం ఉపాధి అన్ని రకాల వసతులు భద్రాచలం తో కలిగి ఉండేది కానీ ఎప్పుడైతే భౌగోళికంగా తెలంగాణలోనే ఉండి పాలనరీత్యా ఆంధ్రాలోకి మారిపోయాయో అప్పటినుంచి ఈ ఐదు పంచాయతీ ప్రజలు సుమారుగా 11 సంవత్సరాల విలువైన విద్య వైద్యం, ఉపాధి దూరమై, 11 సంవత్సరాల గా జీవచ్ఛవాలగా అంధకారం లో బ్రతుకుతున్నారు. ఈ విపత్తును ముందుగానే గమనించిన దార్శినికుడు గడ్డం శ్రీరామ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు 2015 మొదలు ముందు ఆ గ్రామపంచాయతీలోని ప్రజలతో ఈ సమస్యల పట్ల చర్చించి, భౌగోళికంగా తెలంగాణలోనే ఉండి పరిపాలన ఆంధ్రలో కొనసాగటం విద్యా వైద్యం ఉపాధి మౌలిక సదుపాయాలు ఏర్పాటు అనేది ఆ రాష్ట్ర ప్రభుత్వానికి తలక మించిన భారం అవుతుందని ప్రజల జీవన స్థితులు ప్రమాణాలు పడిపోతాయని జిల్లా కేంద్రంలో రాష్ట్ర కేంద్రాలు కూడా అందుబాటులో లేకుండా ఉండటంతో పాలనతో సంబంధం లేకుండా ఆటవిక బ్రతుకులు బ్రతకాల్సి వస్తుందని ప్రజలకు వివరించి ఐదు పంచాయతీల సాధనా ఉద్యమాన్ని ప్రారంభించాడు ఐదు పంచాయితీల సాధన పితామహుడు గడ్డం శ్రీరామ్ ఇందులో భాగంగా మొదటగా భద్రాచలంలో కుల సంఘాల ఆధ్వర్యంలో రెండవ సమావేశం నిర్వహించి, మూడవ సమావేశంగా అప్పటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య తో మిత్రపక్షలతో ఢిల్లీలో దీక్ష చేసి ఆ తర్వాత ఎమ్మెల్యే పదవి వీరయ్య క్యాంపు కార్యాలయంలో అన్ని పార్టీల తో సమావేశం నిర్వహించగా సిపిఎం లెటర్ పంపి మిగతా అన్ని పార్టీలు దాదాపుగా హాజరై ఈ ఐదు పంచాయతీల సమస్యను వివరించి తెలంగాణలో కలిపేందుకు ఉద్యమించాలని ఆహ్వానించి పంచాయతీల తెలంగాణ విలీన పంచాయతీని రగిలించాడు ఆ తర్వాత కాలంలో రాజుపేట రోడ్డు దగ్గర రాస్తా రోకో చేస్తూ ఐదు పంచాయతీలు కలపాలని ధర్నా, ఆ తర్వాత పురుషోత్తపట్నం కి వెళ్లే రోడ్డుపై న్యాయవాద మిత్రుల ను కలుపుకొని ధర్నా, ఆ తర్వాత ఢిల్లీ జంతర్మంతర్ దగ్గర ధర్నా మూడుసార్లు ఢిల్లీ జంతర్మంతర్ల ధర్నాలు నిర్వహించి, భద్రాచలంలో మూడుసార్లు దీక్షలు నిర్వహించి, చంద్రబాబు నాయుడు అధికారంలో లేని సమయంలో భద్రాచలం వచ్చినప్పుడు కలిసి ఆయనకు సమస్యను వివరించి మేము అధికారంలోకి వస్తే ఈ సమస్యను పరిశీలిస్తాం అని ఆయన చేత చెప్పించి కేంద్ర నాయకుల్ని కలిసి గల్లీ సమస్యను ఢిల్లీ స్థాయిలో విస్తృత పరిచి నేటి భద్రాద్రి అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు దాకా, రేణుక చౌదరి దాకా తెలిసేటట్లు సమస్యను సాధించేటట్లు బాటలు వేసినటువంటి ఐదు పంచాయతీల సాధన పితామహుడుగా, నేటికీ గూగుల్ చాట్ జిపిటిలలో ఐదు పంచాయతీల గురించి పోరాటం చేసిన విద్యార్థి నాయకుడు ఎవరు అంటే ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ అని చరిత్రలో నిలిచిపోయే విధంగా ఐదు పంచాయతీల పోరాటాన్ని ప్రజలందరీ ముందు నుంచి పార్లమెంటు దాకా నడిపించడంలో అవిరామమైనటువంటి పోరాటం చేసినటువంటి మన అభినవ రాముడు విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు భద్రాచలం ముద్దుబిడ్డ గడ్డం శ్రీరామ్, మొదట్లో తన ఐదు పంచాయతీల ఉద్యమ ప్రారంభంలో ఎవ్వరి సహాయ సహకారాలు లభించకపోయినా, ఒక ఎమ్మెల్యే ఐదు ప్రాంత ప్రజలతో సమస్యతో నాకేంటి సంబంధం అని అన్నా కూడా తన ప్రాంతం, తన ఊరు అభివృద్ధి తన అభివృద్ధి గా భావించి విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ ముందుకు సాగుతూ తన ఉద్యమాల తో నాయకులందరినీ మేల్కొల్పి జాగృతం చేసినటువంటి మన విద్యార్థి జేఏసీ నాయకుడికే ఈ ఐదు పంచాయతీల పోరాట నాయకత్వ అగ్ర తాంబూలం అందుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# హ్యాట్సాఫ్ మరిపెడ పోలీస్



## భక్తి సముద్రంలో భద్రతా దీపస్తంభాలు

**మరిపెడ, విశాలభారతి:**

మరిపెడలో నిర్వహించిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఈసారి కేవలం ఆధ్యాత్మిక వేడుకగా మాత్రమే కాకుండా క్రమశిక్షణ, భద్రత, సేవాభావం కలగలిపిన మహోత్సవంగా చరిత్రలో నిలిచిపోయింది. వేలాదిగా తరలివచ్చిన భక్తుల తో జాతర ప్రాంగణం ఉప్పొంగినా ఎక్కడా గందరగోళం, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం వెనుక నిలిచిన మహా శక్తి——మరిపెడ పోలీస్ బలగం. జాతర ప్రారంభమైన క్షణం నుంచి ముగిసే వరకు ప్రతి అడుగులోనూ అప్రమత్తత, ప్రతి క్షణంలోనూ కర్తవ్యనిష్ఠ చూపిన పోలీస్ సిబ్బంది నిజంగా అభినందనలకు అర్హులు. ఎండ మండుతున్నా, అలసట వేధిస్తున్నా... కళ్లలో నిద్ర లేకున్నా... భక్తుల భద్రత కోసం వారు చేసిన త్యాగం ప్రతి ఒక్కరినీ కదిలించింది. ప్రత్యేకంగా రథోత్సవం, పారువేట వంటి కీలక ఘట్టాల సమయంలో పోలీసులు ప్రదర్శించిన సమన్వయం అద్భుతం. వేలాది మంది మధ్య తాళ్లను స్వయంగా పట్టుకుని, భక్తులను క్రమబద్ధంగా నడిపిస్తూ, ఒక్క క్షణం కూడా నియంత్రణ కోల్పోకుండా వ్యవహరించారు. ఆ దృశ్యాలు చూసిన భక్తులు "పోలీసులే ఈ జాతరకి నిజమైన నాయకులు" అని ప్రశంసించడం విశేషం.జాతర అంటే కేవలం పూజలు, వేడుకలు కాదు... అది ఒక భారీ బాధ్యత. ఆ బాధ్యతను మరిపెడ పోలీసులు భుజాన వేసుకుని అక్షరాలా సేవయజ్ఞంగా మార్చారు.ట్రాఫిక్ నియంత్రణలోనూ, జనసంచారం నిర్వహణ లోనూ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం లోనూ వారు చూపిన చాకచక్యం ఆదర్శంగా నిలిచింది. ప్రత్యేకంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల పట్ల వారు చూపిన శ్రద్ధ హృదయాన్ని హత్తుకుంది. తప్పిపోయిన వారిని కలిపించడం నుంచి, నీళ్లు అందించడం వరకు... ప్రతి చిన్న పనిలోనూ మానవత్వం మెరిపించారు. పోలీస్ యూనిఫారంలో ఉన్న వారు ఆ రోజు కేవలం అధికారులే కాదు భక్తుల మధ్య దేవుడి దూతల్లా కనిపించారు. జాతర ప్రాంతంలో ఎక్కడ చూసినా ఒకే మాట వినిపించింది ఇంత భద్రంగా, ఇంత క్రమబద్ధంగా జాతర జరగడం అరుదు మరిపెడ పోలీస్ నిజంగా గొప్ప పని చేశారు. అని భక్తులు ప్రశంసల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా భక్తులు మరిపెడ పోలీస్ సిబ్బందిపై ప్రశంసలు కురిపిస్తూ, మీకు శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలి మీరు చేసిన సేవలకు దేవుడు ఫలితం ఇవ్వాలి అని ఆశీర్వదించారు.

# అక్రమ కేసుల పేరుతో రాజకీయ కక్షసాధింపు?

- మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపణలు
- హైకోర్టు ఆదేశాలతో పోలీస్ స్టేషన్ హాజరు
- కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్:**

ఇటీవల రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు హాజరైన ఆయన, తమపై నమోదైన కేసులను అక్రమంగా పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అధిక సంఖ్యలో కౌన్సిలర్లు గెలవడం కాంగ్రెస్‌కు అసహనాన్ని కలిగించిందని, అదే కారణంగా రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని ఒత్తిడులు తీసుకొచ్చినా భయపడేది లేదు, వెనక్కి తగ్గేది లేదు అని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి, న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. నిజం చివరకు గెలుస్తుందని, న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యామని చెప్పారు.ఇక ప్రజా తీర్పును జీర్ణించుకోలేక అధికార పార్టీ ఇలాంటి చర్యలకు దిగుతోందని ఆయన ఆరోపించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని, దాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి పార్టీదని పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. ఈ పరిణామాలు జిల్లాలో రాజకీయ ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.మొత్తంగా, అక్రమ కేసుల ఆరోపణలు, రాజకీయ పరస్పర ఆరోపణలు - ఇవన్నీ కలిసి స్థానిక రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఈ వ్యవహారం ఎటు దారి తీస్తుందో చూడాల్సి ఉంది.




# ఉన్నతి ఆండ్ శిక్ష ఫౌండేషన్ కృషితోనే స్థలం కేటాయింపు

- ఎమ్మెల్యే కసిరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డిల సహకారంతోనే సాధ్యం
- ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలు
- తమకు అవకాశం కల్పించాలంటున్న ఫౌండేషన్ ఛైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి


(ఫైల్ ఫోటో)

**విశాలభారతి:** ఎన్నో యేండ్లు ఉన్నత విద్యాకు దూరమైతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గత రెండేండ్ల కింద కళాశాల మంజూరు చేసింది. మొదటి సంవత్సరం ఆశించిన స్థాయిలో విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది నిరాశకు గురైయ్యారు. ఈ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి కాపాడుకోవాలని రాజకీయాలకు అతీతంగా ప్రజలు ముందుకోచ్చారు. దీంతో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఘననీయంగా పెరిగిపోయారు. కళాశాలకు సోంత భవనం లేకపోవడంతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారు. సరియైన సౌకర్యాలు లేకపోతే వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుందని ఉన్నతి ఆండ్ శిక్ష ఫౌండేషన్ ప్రతినిధులు గమనించారు. ఏలాగైన ఈ కళాశాల ను నిలబెట్టేందుకు పౌండేషన్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ప్రాథమిక అవసరాలైన ఫర్నిచర్ , బుక్స్, డ్రెస్‌లు, తదితర సామాగ్రిని కళాశాలకు అందజేశారు. అంతటితో ఆగకుండా కళాశాలకు సోంత భవనం నిర్మించాలనే ఉద్దేశ్యంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డిలను ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి భూమి కేటాయించాలని కోరారు. ఈ వినతులపై ఎమ్మెల్యే, కలెక్టర్లు సానుకూలంగా స్పందించి భూ సేకరణను వేగవంతం చేశారు. కళాశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 2 ఎకరాల 37 గుంటల భూమిని కేటాయిస్తూ ప్రిన్సిపల్‌కు కలెక్టర్, తహశీల్ధార్‌లు అర్డర్ కాఫీని గురువారం అందజేశారు. తలకొండపల్లి మండలం కేంద్రంలోని 291 సర్వే నెంబర్‌లో రెండు ఎకరాల 37 గుంటల భూమికి సంబంధించిన పత్రాలను అధికారులు అప్పగించారు. ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి అయ్యే నిధులను కేటాయించేందుకు దాతలు ముందుకోచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వయంగా ప్రగతి పాలన సభలో కళాశాల నిర్మాణానికి ఉన్నతి ఆండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి ముందుకోచ్చారని వివరించడం జరిగింది.

విద్యానందించినందుకు రుణం తీర్చుకుంటాను... ఉన్నతి ఆండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి

గ్రామీణ ప్రాంతమైన తలకొండపల్లిలో పుట్టి పెరిగి ఉన్నత చదువుతో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించాను. ఉపాధ్యాయ వృత్తిలో చేరిన నాటి నుంచి పేద, మధ్య తరగతి కుటుంబాలను తమ వంతు సహాకారం చేయాలనే సంకల్పం ఉంది. నా పిల్లలకు ఉన్నతి విద్యనందించడంతోనే విదేశాలల్లో జీవిస్తున్నారు. అదే స్పూర్తిని మండలంలోని ప్రతి ఒక్కరికి కల్పించాలని ఆశిస్తున్నాను. ఇప్పటికే తలకొండపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ స్కూల్స్ , కళాశాలలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మౌలిక సదుపాయాలు కల్పించాము. ఉపాధ్యాయ వృత్తి పదవీవిరమణతో వచ్చిన నగదుతో విద్యార్థుల అవసరాలకు ఖర్చు చేయాలని కంకణం కట్టుకున్నాము. ప్రభుత్వం తలకొండపల్లి మండలానికి మంజూరు చేసిన కళాశాల నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తాము. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ సి.నారాయణరెడ్డిలు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తే కార్పోరేట్ స్థాయిలో కళాశాల నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని ఎర్ర సుధాకర్ రెడ్డి అన్నారు.

# అశ్వారావుపేట మండలంలో ఎండల ప్రతాపం

- భగ్గుమంటున్న సూర్యని ప్రతాపం
- బయటకు రావాలంటే భయపడుతున్న ప్రజలు
- 45 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు – వాతావరణ శాఖ హెచ్చరికలు.

**అశ్వారావుపేట,విశాలభారతి:**

అశ్వారావుపేట మండలంలో ఎండలు రోజురోజుకూ ఉధృతరూపం దాల్చుతూ ప్రజలను అల్లాడిస్తున్నాయి. ఉదయం సూర్యోదయం అయిన కొద్దిసేపటికే మండే వేడి మొదలవుతుండగా, మధ్యాహ్నానికి అది తారాస్థాయికి చేరుతోంది. రోడ్లపై వేడి అలలు ఎగిసిపడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. బయటకు వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ, ఎండ తాకిడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఉష్ణోగ్రతలు దాదాపు 45 డిగ్రీల వరకు నమోదవుతున్నట్లు సమాచారం. వాతావరణ శాఖ ఈ పరిస్థితిపై హెచ్చరికలు జారీ చేస్తూ, వచ్చే కొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని సూచిస్తోంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రాకూడదని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ఎండలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎండల తీవ్రతతో అశ్వారావుపేట మండలంలోని ప్రధాన రహదారులు కూడా నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాధారణంగా రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతాల్లో కూడా జనసంచారం గణనీయంగా తగ్గింది. పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సిన కార్మికులు, రైతులు మండుతున్న ఎండలో పనిచేయాల్సి రావడంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో తాగునీటి కొరత నెలకొనడంతో ప్రజలు అదనపు కష్టాలు పడుతున్నారు. వైద్య నిపుణులు ఎండల ప్రభావంపై హెచ్చరిస్తూ, శరీరంలో నీటి శాతం తగ్గిపోకుండా తరచుగా నీళ్లు తాగాలని సూచిస్తున్నారు. ఓఆర్ఎస్ ద్రావణాలు, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవడం మంచిదని తెలిపారు. తేలికపాటి, పలుచని బట్టలు ధరించడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం ద్వారా ఎండ ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. అలసట, తలనొప్పి, వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని హెచ్చరిస్తున్నారు.మొత్తానికి అశ్వారావుపేట మండలంలో ఎండలు భగభగ మంటూ ప్రజల జీవనాన్ని ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో, అధికారులు మరియు వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ఎండల నుంచి రక్షణ పొందవచ్చని సూచిస్తున్నారు.







# విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి



## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**మణుగూరు, విశాలభారతి :**

మండలంలోని పలు గ్రామపంచాయతీల లోని గ్రామాల సమస్యలు అధికారులు ప్రజల సమక్షంలో తెలియజేసి తీర్మానం చేసిన తర్వాత ప్రభుత్వానికి నివేదించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం నాడు మణుగూరు లోని కిన్నెర కళ్యాణమండపంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమీక్ష సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి స్వర్ణలత, ఆయన పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించిన అనంతరం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో రహదారుల భద్రత అ్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పిఓ దృష్టికి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్‌అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలని no అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, అంగన్వాడీ టీచర్లు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 'మా ఇంటి బంగారం' ఫస్ట్ సాంగ్ రిలీజ్!

స్టార్ హీరోయిన్ సమంత రుత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'పై ఈ సినిమాను నిర్మిస్తుండగా.. తాజాగా ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ 'తస్సాదియ్య' వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి అద్భుతమైన బాణీలు అందించగా.. 'తస్సాదియ్య' పాట ఒక ఫ్యామిలీ పార్టీ సాంగ్‌లా ఉండి, వినేవారిలో జోష్ నింపుతోంది. ఈ పాటను ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద, పుణ్య కలిసి పాడారు. సమంత తనదైన స్టెప్పులతో ఈ వీడియో సాంగ్‌లో సందడి చేశారు. 'ఓ బేబీ' వంటి హిట్ తర్వాత సమంత, దర్శకురాలు బి.వి. నందినీ రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సినిమాలో సమంత ఒక సాధారణ ఇల్లాలుగా కనిపిస్తూనే, తన కుటుంబాన్ని కాపాడుకునే పవర్‌ఫుల్ మహిళగా కనిపించబోతున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకు కథను అందిస్తున్నాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.